జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 139 | హైదరాబాద్, మార్చి 11 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00




## నాలుగు రాష్ట్రాల విజయంతో...
# బిజెపిలో జోరు

### పంజాబ్‌లో పాగా వేసిన ఆప్
### యూపీలో రెండోసారి యోగి విక్టరీ

### ఉత్తరాఖండ్, మణిపూర్, గోవాలను తిరిగి కైవసం చేసుకున్న బిజెపి

సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించింది. నాలుగు రాష్ట్రాల్లో విజయఢంకా మోగించింది. ఢిల్లీ పీఠానికి దగ్గరి దారైన ఉత్తర్ ప్రదేశ్?లో మెజార్టీ స్థానాలను ఖాతాలో వేసుకున్న కమలదళం వరుసగా రెండోసారి బీజేపీ విజయం సాధించింది. ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాల్లోనూ బీజేపీ స్థానాలను కైవసం చేసుకుంది. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన సీఎం యోగి ఆదిత్యనాథ్ రికార్డు సృష్టించారు. 37 ఏళ్ల తర్వాత వరుసగా రెండోసారి అధికారం నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా ఎన్డీ తివారీ రికార్డును బద్దలు కొట్టారు. ఇక పంజాబ్?లో ఆమ్ ఆద్మీ ఇతర పార్టీలను ఊడ్చేసింది. ఆప్ జోరుకు సీఎం సహా బడా బడా నేతలే చతికిలపడ్డారు. 8 ఏళ్ల పోరాటం తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్?లో అధికారం చేపట్టేందుకు అవసరమైన మెజార్టీ సొంతం చేసుకుంది.

**ఉత్తరాఖండ్‌లో సీఎం అభ్యర్థుల ఓటమి**

ఉత్తరాఖండ్‌లో విజయఢంకా మోగించినప్పటికీ బీజేపీకి అనుకోని షాక్ తలిగింది. ప్రస్తుత సీఎం, బీజేపీ అభ్యర్థి పుష్కర్ సింగ్ ధామీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఖతిమా నియోజవర్గం నుంచి పోటీ చేసిన పుష్కర్ సింగ్.. కాంగ్రెస్ అభ్యర్థి భువన్ చంద్ర కప్రీ చేతిలో 6,951 ఓట్లతో ఓటమిపాలైయ్యారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో విజయం సాధించిన బీజేపీకి చెందిన సిట్టింగ్ సీఎం ఓడిపోవడం ఆ పార్టీ కర్యకర్తలను నిరాశకు గురి చేసింది. ఇదిలా ఉంటే లాల్ కాన్ స్థానం నుంచి బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థి హరీష్ రావత్ సైతం ఓటమి పాలయ్యారు. ఒకే రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ సీఎం అభ్యర్థులు ఓడిపోవడం విశేషం.

**బీజేపీ వెంటే ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు**

మోడీపై ప్రజలకున్న నమ్మకమే గోవాలో తమను గెలిపించిందన్నారు స్టేట్ ఇంచార్జ్ దేవేంద్ర ఫడ్నవీస్. పూర్తి మెజారిటీ దిశగా తాము దూసుకెళ్తున్నామన్నారు. తమకు ఓటేసిన ప్రజలను ధన్యవాదాలు తెలిపారు. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు తమతోనే ఉన్నారని, ఎంజీపీ కూడా మద్దతిస్తోందని ఫడ్నవీస్ చెప్పారు. ఈ సందర్భంగా సీఎం ప్రమోద్ సావంత్?తో పాటు, స్టేట్ బీజేపీ చీఫ్?ను నేతలు సన్మానించారు.

**మనోహర్ పారికర్ తనయుడి ఓటమి**

గోవా మాజీ సీఎం మనోహర్ పారికర్ కొడుకు ఉత్పల్ పారికర్ ఓటమి పాలయ్యారు. బీజేపీ టికెట్ నిరాకరించడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పనాజీ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేశారు. బీజేపీ అభ్యర్థి ఏబీపీ మజ్దా చేతిలో 800 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఎన్నికల్లో విజయం కోసం ఎంతో శ్రమించినా ఫలితం నిరాశ కలిగించిందని చెప్పారు. ఇండిపెండెంట్ గా పోటీ చేసిన తాను గట్టి పోటీ ఇచ్చినట్లు చెప్పారు.

**శ్రీరాముడి ఆశీస్సులతో మళ్లీ విజయం**

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం దిశగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ (202 సీట్లు)ను దాటేసి.. 260కి పైగా సీట్లలో ఆధిక్యం సాధించింది. ఎన్నికల ఫలితాల తీరుపై సమాజ్ వాదీ అగ్రనేత ములాయం సింగ్ యాదవ్ కోడలు, బీజేపీ నేత అపర్ణ యాదవ్ మాట్లాడుతూ కులమతాలకు సంబంధం లేకుండా బీజేపీకి అన్ని వర్గాల వారి మద్దతు లభించిందన్నారు. హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవులు ఇలా అందరిలోనూ బీజేపీవాదులు ఉన్నారని అపర్ణ యాదవ్ అన్నారు. బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ రాష్ట్రాన్ని విడగొట్టాలనుకునే వారికి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. బీజేపీ తప్ప మరో పార్టీ మంచి పాలనను అందించలేదని ఈ తీర్పుతో ప్రజలు సమాధానమిచ్చారన్నారు.

**సీఎం చన్నీని ఓడించింది.. మొబైల్ రిపేర్ షాప్ వర్కర్**

ఆమ్ ఆద్మీ.. పార్టీ కాదు, ఓ విప్లవమని ఆ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. సీఎం చరణ్ జీత్ సింగ్ చన్నీ, నవజ్యోత్ సింగ్ సిద్ధూ, కెప్టెన్ అమరీందర్, సుఖ్ బీర్ సింగ్?లను ఓడించి పంజాబ్ ప్రజలు అద్భుతం సృష్టించారని అన్నారు. ఆమ్ ఆద్మీ తరఫున పోటీ చేసిన ఓ సాధారణ వ్యక్తి చరణ్ జీత్ సింగ్ చన్నీని ఓడించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. చన్నీని ఓడించిన వ్యక్తి మొబైల్ రిపేరింగ్ షాపులో పనిచేస్తారని, ఆయన తల్లి ఓ ప్రభుత్వ పాఠశాలలో క్లీనర్ అని చెప్పారు. ఓ సాధారణ వాలంటీర్ మజీతియాను ఓడించారన్న కేజ్రీవాల్.. (మిగతా 2లో..)

## ఎంఐఎం శూన్యాత్మకం..
# వ్యూహాత్మకంలోని భాగమేనా..!

### మా పోరాట స్ఫూర్తి కొనసాగుతుంది.. ముస్లిం పాలిటిక్స్‌కి ఇదొక టర్నింగ్ పాయింట్



హైదరాబాద్: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై ఎంఐఎం పార్టీ అధినేత ఒవైసీ స్పందించారు. మా పోరాట స్ఫూర్తి కొనసాగుతుంది..ముస్లిం పాలిటిక్స్‌కి ఇదొక టర్నింగ్ పాయింట్ అని పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో సమాజ్ వాదీ పార్టీ సంకీర్ణం బీజేపీని ఓడించలేదని అప్పుడే చెప్పాను, ఏది ఏమైనా ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తాను, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. హింసాత్మక ఘటనలు జరిగిన లఖింపూర్ ఖేరీలో కూడా బీజేపీ గెలిచిందన్నారు. 80 - 20 అనే అంశం భారత దేశంలో చాలా ఏళ్లు కొనసాగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పుడు ఓడిపోయాం మళ్లీ పోటీ చేస్తాం, గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మా పోరాట స్ఫూర్తి కొనసాగుతుంది, ముస్లిం పాలిటిక్స్ కి ఇదొక టర్నింగ్ పాయింట్ అవుతుందని అసదుద్దీన్ ఓవైసీ పునరుద్ఘాటించారు.

## ఫలితాల నుండి పాఠాలు నేర్చుకుంటాం: రాహుల్



దిల్లీ: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ మేరకు ఐదు రాష్ట్రాల్లో గెలిచిన పార్టీలకు రాహుల్ అభినందనలు తెలిపారు. ఎన్నికల ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకుంటామని చెప్పారు. దేశ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తూనే ఉంటామని రాహుల్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే: సంజయ్



హైదరాబాద్: యోగి సంక్షేమ పాలన చూసే ప్రజలు ఓటేశారని బీజేపీ నేత బండి సంజయ్ తెలిపారు. యూపీ, పంజాబ్, మణిపూర్, ఉత్తరాఖండ్, గోవా రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో పంజాబ్ మినహా అన్ని రాష్ట్రాల్లో బీజేపీ ఆధిక్యత కనబర్చింది. దాదాపుగా ఈ నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం. బీజేపీ విజయఢంకా మోగించడంతో కాషాయ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ నేత బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాసంక్షేమ పాలన రావాలని ఆకాంక్షించారు. కేంద్రానికి టీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించడం లేదని, కేంద్ర నిధులను వాడుకోవడం లేదని తప్పుబట్టారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని సంజయ్ జోస్యం చెప్పారు.

## హైదరాబాద్ అభివృద్ధికి బహుముఖమైన వ్యూహం :కేటీఆర్



హైదరాబాద్ : హైదరాబాద్ నగర అభివృద్ధికి బహుముఖైన వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు(ఎస్ఆర్‌డీపీ) కింద రూ. 37 వేల కోట్లతో 70 పనులను ప్రభుత్వం సిద్ధం చేసిందని మంత్రి తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఎస్ఆర్‌డీపీ పథకం కింద చేపట్టిన పనులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. ఎస్ఆర్‌డీపీ కింద రూ. 8 వేల 52 కోట్ల 82 లక్షల కోట్లతో 47 పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ. 2 వేల 497 కోట్ల 93 లక్షల వ్యయంతో 27 పనులు పూర్తయ్యాయి. మిగిలిన 20 పనులు.. జీహెచ్ఎంసీ ద్వారా 17, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే శాఖల ద్వారా 3 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. (మిగతా 2లో..)

## మిగిలిన లక్ష ఉద్యోగాలు ఎవరు మింగారు?: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: సీఎం కేసిఆర్ శాసన సభలో మోసపూరిత ప్రకటన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన సభలో కేసీఆర్ అబద్ధాలు లెక్కిస్తే గిన్నిస్ బుక్‌లో స్థానం పక్కాగా ఉంటుందన్నారు. లక్ష 50వేల ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు 2014సెప్టెంబర్ 7న కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటన చేశారని గుర్తుచేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆ ఖాళీలు భర్తీ చేయలేదన్నారు. టీఎస్పీఎస్సీ ప్రకారం 36 వేల ఉద్యోగ ఖాళీలు మాత్రమే భర్తీ చేశారని తెలిపారు. నెలకు వెయ్యి మంది ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. (మిగతా 5లో..)



## లైబ్రరీలలో స్టడీ మెటీరియల్, ట్యూటర్‌లు, ఉచిత భోజనం



ఇబ్రహీంపట్నం మార్చి 10 ప్రజాపాలన ప్రతినిధి :ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే వారి కోసం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు తాను స్థాపించిన ఎన్టీఆర్ పౌండేషన్ ద్వారా అన్ని రకాల ఉద్యోగాల సంగతి కావలసిన స్టడీ మెటీరియల్ తో ఎన్టీఆర్ పౌండేషన్ లైబ్రరీలకు ఏర్పాటు చేయనున్నట్లు గురువారం ప్రకటించారు ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్నట్లు గురువారం ప్రకటించారు ప్రతి మండలానికి స్టడీ మెటీరియల్ తో పాటు అభ్యర్థుల సందేహాలను ఉత్పత్తి చేయడం కోసం వీలైన అధ్యాపకులకు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు రోజంతా లైబ్రరీ లో ఉండి విద్యార్థులు చదువుకునే విధంగా గా సకల వసతులు కలిగించడంతో పాటు ఉచితంగా భోజన వసతి కల్పించనునట్లు వివరించారు ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన అభ్యర్థుల నుండి వచ్చే ఆదివారం నుండి లైబ్రరీ శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరించ నునట్లు చెప్పారు అర్హులైన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు సన్నద్ధమయ్యే ఉద్యోగ వివరాలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎన్టీఆర్ పౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహించి నియోజకవర్గంలోని 386 మంది అభ్యర్థులకు ప్రభుత్వ పోలీసుల ఉద్యోగాలు రావడానికి దోహదపడిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమానికి వందలాది మందియువతకు దోహదపడుతుందని మరింత మేలు జరుగుతుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తెలిపారు.

## " విడుదల చేసిన 500కోట్లు బీసీ ఎంబీసీ కార్పొరేషన్ నిధులను లబ్దిదారులకు అందించాలి "

**2021-2022 బడ్జెట్ నిధులు మార్చ్ 31లోగా ఖర్చు చేయాలి నేషనలీస్ట్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి - వైద్య ప్రవీణ్ కుమార్**



హైదరాబాద్ : బీసీ ,ఎంబీసీ కార్పొరేషన్ రుణాల పై పార్టీ కార్యాలయం లో నేషనలీస్ట్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వైద్య ప్రవీణ్ కుమార్ నిర్వహించిన పత్రిక సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర%శీ% లోని బీసీ ఎంబీసీ కార్పొరేషన్ల్ కు ప్రభుత్వం 500కోట్లు విడుదల చేసింది.వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న యువత గతంలో కేవలం లక్ష లోపు దరఖాస్తూ చేసుకున్న లబ్దిదారులు 70 వేలు ఉండగా కేవలం యాభై వేలు చొప్పున ముప్పై వేల లబ్దిదారులకు అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వయం ఉపాధికోసం ఆరు లక్షల యువత మరియు బీసీ కులవృత్తి పై ఆధారపడిన ప్రజలు బీసీ మరియు ఎంబీసీ కార్పొరేషన్ కు దరఖాస్తు చేసుకున్నారు. ముడున్నారా సంవత్సరాలనుండి నుండి ఎటువంటి కదిలిక లేదు కార్పొరేషన్లో. ఇప్పటికి లక్ష నుంచి ఐదు లక్షల కోసం చేసుకున్న దరఖాస్తులు మరియు ఐదు నుంచి పది లక్షల కోసం చేసుకున్న దరఖాస్తులను కార్పొరేషన్ పరిశీలంచలేదు అంట్టే అధికారాల లా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు అధికారులు మరియు కార్పొరేషన్ అధికారులు నిబద్ధత తో పని చేసి విడుదల చేసిన నిధులను అర్జీ చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం ని డిమాండ్ చేస్తున్నాము. ఈ నిధులు 21-22 బడ్జెట్ నిధులు మార్చ్ 31 లోగా ఖర్చు చేయాల్సి ఉంటుంది కాబట్టి బీసీ మరియు ఎంబీసీ యువత కు నిధులు మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడుపాటు అందించాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నామ్. ఈ సమావేశం లో పటాస్ శ్రీకాంత్ ,రాంబాబు,విజయ్ కాంత్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు రుణాలు వేగంగా మంజూరు చేయాలి

ఒంగోలు ప్రజాపాలన ప్రతినిధి : వార్షిక రుణ ప్రణాళిక మేరకు రుణాలు వేగంగా మంజూరు చేయడంపై దృష్టి పెట్టాలని ప్రకాశంజిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ బ్యాంకర్లను కోరారు. కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఒంగోలులోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బ్యాంకర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ ప్రవీణ్ కుమార్ 2021-22 వార్షిక ప్రణాళికలో రుణాలు మంజూరు చేసిన తీరుని పరిశీలించారు. గ్రామ స్థాయిలోనే ఆర్థిక కార్యకలాపాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు, రైతులకు ఆర్థిక సహాయం వేగంగా అందేలా ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థను వేగంగా తీసుకెళ్లినట్లు కలెక్టర్ అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులకు సత్వర రుణ మంజూరుకు బ్యాంకు మిత్రలు కీలకపాత్ర పోషించేలా బ్యాంకర్లు పర్యవేక్షించాలని వారికి సూచించారు. గృహ నిర్మాణ, జగనన్న చేదోడు లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నా వారి బ్యాంకు ఖాతాలు యాక్టివ్ లో లేకపోవడం వల్ల ఆర్థిక ప్రయోజనాలు అందడంలో కొన్ని చోట్ల జాప్యం జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందని, ఈ సమస్య పరిష్కారానికి బ్యాంకర్లు కూడా తమ సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకర్లను కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో నాబార్డు డీడీఎం వెంకట రమణ, డీఆర్డీఏ పీడీ బాబూరావుతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 28, 29, న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



ఆసిఫాబాద్ జిల్లా మార్చ్ 10 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఈ నెల 28, 29, న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వరూప, పద్మ,లు డి ఎం హెచ్ వో కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు స్వరూప, పద్మ, లు మాట్లాడుతూ గత 2 సం లుగా కేంద్ర ప్రభుత్వ విధానాలపై సంపద సృష్టి కర్త లైన కార్మికులు, కర్షకులు సమైక్యంగా పోరాడుతున్నారని అన్నారు. కార్పోరేట్ల ప్రయోజనాల కోసం తెచ్చిన 4 లేబర్ కోర్టు ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని విధ్వంసం చేసే చర్యలు నిలుపుదల చేయాలని, కార్మిక సంఘాలు ముక్తకంఠంతో నిలదీస్తుందన్నారు. కోవిడ్ వల్ల ఉపాధి తీవ్రంగా దెబ్బతిని, ఆదాయాలు కోల్పోయిన ప్రతి పేద కుటుంబానికి రూ 7,500, లు ఇవ్వాలని కోరిన ఐక్య కార్మికోద్యమ డిమాండ్ను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేట్లు ఎగ్గొటిన రుణాల తో ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తోందని, ఆ విధానాలు ఉద్యోగుల భద్రత హక్కులకే కాకుండా దేశ ఆర్థిక స్వావాలంబానకే ముప్పు చేస్తుందని అన్నారు. కేంద్రం మెడలు వంచి 3 నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయించుకున్న రైతాంగ పోరాట ప్రేరణను కార్మికవర్గం సొంతం చేసుకోవాలని, అదే స్ఫూర్తిని రగిలిస్తూ 4 లేబర్ కోడ్ రద్దు కొరకై సమ్మె రణంలో కార్మికులంతా దిగాలని కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మోగించాయన్నారు . కావున ఈనెల మార్చి 28, 29,న దేశవ్యాప్త సమ్మె ద్వారా కోట్లాది కార్మికుల రక్షణ నినాదాలు దేశమంతా ప్రతిఘటించాలని రాష్ట్రంలోని ప్రతి పల్లె, భస్తి, విశాల ఐక్యతతో సమ్మె కు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్, రాజేందర్, ఆనంద్ కుమార్, కవితా, దేవి, ఆశ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు



బోనకల్, మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి: మధిర శాసన సభ్యులు సిఎల్పీ నేత మల్లుభట్టి విక్రమార్క చొరవతో బోనకల్ మండల కేంద్రంలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకులు కి మంజూరైన 60000 వేల రూపాయల చెక్కును గురువారం బొనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు దేగల వెలాద్రి,పంది రామారావు, బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు శ్రీను, పంది నరసింహరావు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**యువమోర్చా నాయకులు రేవెల్లి రాజు**



మేడిపల్లి, మార్చి 10 (ప్రజాపాలన ప్రతినిధి) :సెమీ ఫైనల్స్ గా చెప్పబడుతున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయదుందుభి మ్రోగించింది. బీజేపీ ప్రభుత్వం, సంక్షేమ పాలనలై ప్రజలు మరింత నమ్మకం పెంచుకున్నారని చెప్పడానికి ఈ ఎన్నికల ఫలితాలే తార్కాణమని మల్కాజిగిరి పార్లమెంటు యువమోర్చా ఇంచార్జ్ రేవెల్లి రాజు పేర్కొన్నారు. దేశంలో బీజేపీ మరింత బలపడుతోందని త్వరలో కాంగ్రెస్ ముక్త భారత్ కావడం ఖాయమని అన్నారు. ఉత్తర ప్రదేశ్ లో గతంలో ఎప్పుడూ ఏ పార్టీకి వరుసగా రెండు సార్లు ప్రజలు అవకాశం ఇవ్వలేదని అది ఒక్క బీజేపీ కే సాధ్యమైందని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు తప్పకుండా తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ప్రభావాన్ని చూపుతాయన్నారు. తెలంగాణలో ఇక బీజేపీ తిరుగులేని శక్తిగా మారుతుందని చెప్పటంలో సందేహం లేదని రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే ఉత్తర ప్రదేశ్ లో రెండు సార్లు వరుస విజయం అంటే మాటలు కాదని ఆయన అన్నారు. అదంతా ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, యుపి. ముఖ్యమంత్రి యోగిల త్రయం విజయమని ఆయన అన్నారు. భవిష్యత్తు అంతా బీజేపీదే అని, కాంగ్రెస్ పూర్తిగా కనుమరుగౌతుందన్నారు. తెలంగాణలో కూడా టీఆర్ఎస్ పని అయిపోయిందని వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అయన జోస్యం చెప్పారు. బీజేపీని ఇంతగా ఆదరించి గెలిపించిన నాలుగు రాష్ట్రాల ప్రజలకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## "ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి"

**బీసీ సంఘం అధ్యక్షులు రూప్నర్ రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా మార్చ్ 10 (ప్రజాపాలన, ప్రతినిధి) : పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ ఆధ్వర్యంలో గురువారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ రమేష్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఎన్నో అవమానాలను సైతం ఎదుర్కొని మహిళా సాధికారతకు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మహిళలు సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ కుమార్, నాగరాజు, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి సుప్రజా, విద్యార్థి సంఘం అధ్యక్షులు లవ్ కుమార్, మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు మారుతి పటేల్, శైలేష్, పాల్గొన్నారు.

## సి.సి. కెమెరాల సరఫరాకు ఈ నెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

మంచిర్యాల బ్యూరో, మార్చ్ 10, ప్రజాపాలన : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో 196 సి.సి. కెమెరాలు సరఫరాతో పాటు ఇన్స్టలేషన్ చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులకు ఈ నెల 16వ తేదీ సాయంత్రం 4 గం?లకు టెండరు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, 50 వేల రూపాయలు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మంచిర్యాల, పేరిట ఈ.ఎం.డి. తీసుకొని పాల్గొనవలసి ఉంటుందని, ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

పెనుగంచిప్రోలుమార్చి10ప్రజాపాలన ప్రతినిధి: గ్రా మంలోని పెనుగంచిప్రోలు గ్రామంలో తూర్పు బజారు న తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలోమహాత్మ సావిత్రి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా గా పెనుగంచిప్రోలు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కం దిమళ్ళ హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కృష్ణ బ లిజ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళ ప్రధాన కార్యదర్శి కల్లూ రు శ్రీ వాణి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్య దర్శి కొలిపాక బ్రహ్మం ముఖ్య అతిథులుగా పాల్గొన్నా రు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భారతదేశం లోని మొట్టమొదటి విద్య అడుగుపెట్టిన నేత మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు నిలిచిన మహి ళా నాయకురాలు అదేవిధంగా దేశంలోనే ప్రాథమిక పాఠశాలలు నిర్వహించి ప్రతి ఒక్కరికి విద్య అవస రమని పాఠశాలలు నిర్వహించారు ఈమె తమ భర్త అయిన మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాల బీసీల ఆశాజ్యోతి గా ప్రతి కార్యక్రమం నిర్వహించారు సావిత్రి పూలే చి త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సత్క రిం చారు ఈరోజు మనం ఎంత చదువు ఉందంటే దానికి కారణం ఆ మహానుభావులు రాలే విద్యారంగానికి ఒక తొలిమెట్టుగా నిలిచారు అని అన్నారు ఈ కా ర్య క్రమంలో పాల్గొన్న వారు కృష్ణా జిల్లా బిసి ఇ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి చేని రాంబాబుకృష్ణా జిల్లా నాయి బ్రాహ్మణ జేఏసీ నాయకులు ఏలూరి శ్రీనివా సరావు ఏలూరు నాగబాబు ఎడ్ల గంగరాజు పొన్నం హైమావతి ఎడ్ల లీలమ్మ పోన్నం మహేష్ అలవాల సు నిత కలమ్మ తదితర బీసీ మహిళలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## బిజెపిలో జోరు

(మొదటి పేజీ తరువాయి)

సామాన్యులు పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. పంజాబ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న భగవంత్ సింగ్ మాన్?కు అభినందనలు తెలిపారు.

**ఆప్ జాతీయ శక్తిగా అవతరించింది**

ఆప్ ఇప్పుడు జాతీయ శక్తిగా అవతరించిందని ఆప్ కీలక నేత రాఘవ్ చద్దా అన్నారు. ఆప్ ఇక ప్రాంతీయ పార్టీ కాదని.. దేశంలో బీజేపీకి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ స్థానాన్ని ఆప్ భర్తీ చేయబోతోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీగా ఆప్ కు ఇవాళ అద్భుతమైన సుదినం అని అభివర్ణించారు. దేవుడి ఆశీస్సులతో తమ నేత అరవింద్ కేజ్రీవాల్ దేశాన్ని ముందుకు నడిపించాలని కోరుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ రెండు సీట్లు గెలుచుకోవడానికి చాలా కాలం ఎదురు చూసిందని.. అయితే తమ పార్టీ 2012లోనే ఏర్పాటై ఢిల్లీలో సుస్థిర ప్రభుత్వాన్ని నడుపుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

**యూపీ బుల్డోజర్లు తెలంగాణకు వస్తున్నయ్**

యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గ్రాండ్ విక్టరీ దిశగా దూసుకెళ్తోంది. దీనిపై తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పందించారు. యోగి నాయకత్వాన్ని యూపీ ప్రజలు బలపరిచారని ఆయన అన్నారు. ఇక నెక్స్ట్ తెలంగాణనే బీజేపీ టార్గెట్ అని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలిచేది తమ పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. యూపీ బుల్డోజర్లు తెలంగాణకు వస్తున్నాయని, తెలంగాణలో కేసీఆర్ అవినీతి, కుటుంబ పాలనను బుల్డోజర్లతో తొక్కించేస్తామని అన్నారు. ఇక ఎంఐఎం పార్టీ డబ్బుల కోసమే దేశమంతా పోటీ చేస్తోందని ఆరోపించారు.

**ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం**

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల తీర్పును వినయపూర్వకంగా స్వీకరిస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ శుభాకాంక్షలు చెబుతూ ఆయన ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, వాలంటీర్ల అంకితభావానికి కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని.. దేశ ప్రజల ప్రయోజనాల కోసం పని చేస్తామని చెప్పారు.

**పంజాబ్‌లో ఆప్ దెబ్బకు ఓడిన ప్రముఖులు**

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ దెబ్బకు బడా బడా నేతలు ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ సీఎం అభ్యర్థి, ప్రస్తుత ముఖ్యమంత్రి చరణ్?జీత్ సింగ్ చన్నీ పోటీ చేసిన బదౌర్, చమ్కౌర్ సాహిబ్ నియోజకవర్గాల్లో ఆప్ అభ్యర్థుల చేతిలో పరాజయం పాలయ్యారు. అమృత్ సర్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పంజాబ్ పీసీసీ చీఫ్ నవ్?జ్యోత్ సింగ్ సిద్ధూ ఆప్ అభ్యర్థి జీవన్ జీత్ కౌర్ చేతిలో ఓడిపోయారు. మోగా స్థానం నుంచి బరిలో దిగిన సోనూసూద్ సోదరి మాళవిక, పంజాబ్ లోక్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ కెప్టెన్ అమరీందర్ సింగ్, ప్రకాశ్ సింగ్ బాదర్, సుఖ్ బీర్ సింగ్ లను ఆమ్ ఆప్ అభ్యర్థుల చేతిలో ఓటమి పాలయ్యారు.

**నెక్స్ట్ ఫోకస్ తెలంగాణ, ఏపీలపైనే.. నఖ్వీ**

ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిశాయని, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి ముక్తార్ అబ్బాస్ నఖ్వీ అన్నారు. ఇక తర్వాతి ఫోకస్ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో త్వరలో జరిగే ఎన్నికలపైనే అని ఆయన అన్నారు.

**భగవంత్ మాన్ ఘన విజయం**

పంజాబ్ ఆప్ సీఎం అభ్యర్థి భగవంత్ మాన్ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి దల్వీందర్ సింగ్ గోల్డీ పై 45 వేల ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించారు.

**ఇది కార్యకర్తల విజయం.. ప్రమోద్ సావంత్**

గోవా అసెంబ్లీ ఎన్నికల్లో 18 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతూ.. అధికారం దిశగా పయనిస్తోంది బీజేపీ. ఈ సందర్భంగా అక్కడి సీఎం ప్రమోద్ సావంత్ స్పందిస్తూ.. ఈ విజయం కార్యకర్తలదేనన్నారు. గోవాలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

**సీఎంలు వీళ్లే..?**

యూపీ, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు దిశగా పయనిస్తోంది. ఇక పంజాబ్ లో ఆప్ విజయం వైపు దూసుకెళ్తోంది. కాగా .. ఇప్పుడు ఈ రాష్ట్రాలకు కాబోయే ఎవరంటూ చర్చ జరుగుతోంది. యూపీలో యోగి, గోవాలో ప్రమోద్ సావంత్, మణిపూర్ లో బిరెన్ సింగ్, ఉత్తరాఖండ్ పుష్కర్ సింగ్ దామి, పంజాబ్ లో భగవంత్ మాన్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశమున్నట్లు ఆయా పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి.

## హైదరాబాద్ అభివృద్ధికి బహుముఖమైన వ్యూహం :కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో పట్టణీకరణ వేగంగా కొనసాగుతోంది. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మిస్తున్నామని తెలిపారు. బహదూర్ పురా ఫ్లై ఓవర్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఓవైసీ ఫ్లై ఓవర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నగర అభివృద్ధికి బహుముఖమైన వ్యూహంతో ముందుకు వెళ్తున్నాం. భారతదేశంలోని ఏ ఇతర నగరాల్లో జరగనంతా వేగంగా మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికవేత్తలు.. మన నగరాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. మన రోడ్లు, ఇతర కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడుతున్నారు. ఎస్ఆర్డీపీ కింద రెండో దశలో ఉప్పల్‌లో రూ. 450 కోట్లతో ఫ్లై ఓవర్, ఖైరతాబాద్ నియోజకవర్గంలో రెండు ఫ్లై ఓవర్లు ఏర్పాటు చేయబోతున్నాం. కార్వాన్ నియోజకవర్గంలో మల్టీ లెవల్ ఫ్లై ఓవర్, కుత్బుల్లాపూర్‌లో ఫాక్ సాగర్ వద్ద అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. చార్మినార్ జోన్‌లో బండ్లగూడ వద్ద ఫ్లై ఓవర్, హుమర్ హొటల్ వద్ద మరో ఫ్లై ఓవర్, రాజేంద్రనగర్‌లో ఫలక్‌నుమా నుంచి బద్వేల్ ఆర్‌వోబీ నిర్మిస్తామన్నారు. సికింద్రాబాద్ పరిధిలోని చిలుకలగూడ, మాణికేశ్వరి నగర్‌లో ఆర్‌యూబీలు నిర్మిస్తామన్నారు. వీటితో పాటు మరిన్ని పనులు చేపడుతామని మంత్రి కేటీఆర్ చెప్పారు.

# ముందు జాగ్రతతో సైబర్ నేరగాళ్ల ఆట కట్టించాలి

## జిల్లా ఎస్పి నంద్యాల కోటి రెడ్డి ఐపిఎస్



వికారాబాద్ బ్యూరో 10 మార్చి ప్రజాపాలన : జిల్లా ప్రజలందరూ సైబర్ నేరాలపైన అవగాహన కల్గి ఉండాలని జిల్లా ఎస్పి నంద్యాల కోటి రెడ్డి ఐపిఎస్ అన్నారు.నేరగాళ్ల వలలో పడవద్దని హితవు పలికారు. జిల్లా ఎస్పి సైబర్ నేరాల గురించి ప్రజలలో అవగాహన అనేది ఈ రోజు లలో చాలా ముఖ్యమైనది అని తెలిపి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లా ప్రజలు ఎవ్వరు కూడా సోషల్ మీడియాలో వచ్చేటటువంటి బ్ల్యూ లింక్ లను క్లిక్ గాని, ఫార్వార్డ్ గాని చేయవద్దని సూచించారు. దీని వలన మీకు తెల్వకుండానే తమ డాటా మొత్తం నేరగాళ్ల దగ్గరకు వెళ్ళే అవకాశం ఉందన్నారు. మీకు అవసరమైన ఏదైనా కస్టమర్ కేర్ ఫోన్ నెంబర్ గురించి గూగుల్ లో గాని ఇంటర్నెట్ లో గాని వెతకవద్దు. ఆయా సంస్థ లేదా శాఖల దగ్గర మాత్రమే తీసుకొని మాట్లాడాలి. ఎవరైనా మీకు ఫోన్ చేసి మీ అక్కౌంట్ నెంబర్ గాని సెల్ ఫోన్ నెంబర్ గాని బ్యాంక్ వివరాలు గాని ఓటిపి గాని అడిగితే చెప్పకూడదు. ఏ బ్యాంక్ అధికారులు కూడా సెల్ ఫోన్ లలో వివరాలు అడగరు అనే విషయాన్ని జిల్లా ప్రజలు గ్రహించాలి. తల్లితండ్రులు తమ పిల్లలపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఎలాంటి ఆన్లైన్ గేమ్ ఆడుతున్నారు అనే విషయాలపైన ప్రత్యేక నిఘా పెట్టాలి. సైబర్ నేరగాళ్ళు సోషల్ మీడియాలో అశ్లీలకరంగా వీడియో కాల్ లు చేసి తమరు కూడా అశ్లీలకరంగా వీడియో కాల్ చేయాలని చేసి అట్టి వీడియో లను రికార్డింగ్ చేసి సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తాము అని బెదిరించి డబ్బులు చేస్తారు, ఇట్టి విషయం లో యువకులు తమ పరువు పోతుంది అని బయపడి ఆత్మహత్యలు చేసుకొనే అవకాశం ఉంది. కావున జాగ్రతగా ఉండాలని జిల్లా ఎస్పి గారు తెలిపినారు.

**సైబర్ నేరం జరిగిన వెంటనే చేయవలసిన పనులు:**

అనుకోని పరిస్థితులలో ఎవరైనా మన స్నేహితులు గాని, చుట్టలు గాని, మన చుట్టుప్రక్కల వారు గాని ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే మనం వెంటనే ఎన్ సిఆర్ పి పోర్టల్ లో రిపోర్ట్ చేయాలనే విషయాన్ని జిల్లా ప్రజలు అవగాహన కల్గిఉండాలి. సైబర్ నేరం జరిగి వెంటనే ప్రజలు ఎన్‌సిఆర్‌పి పోర్టల్ లోకి వెళ్ళి https://cybercrime.gov.in/ లింక్ ను ఉపయోగించి 24 గంటల లోపు తమ సైబర్ నేరాన్ని రిపోర్ట్ చేయాలి. లేదా 1930 నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలపాలి. 1930 నెంబర్ కు 24 గంటల లోపు కాల్ చేసి తెలపాగానే అట్టి నేరస్థున్ని అక్కౌంట్ వివరాలను బ్యాంక్ అధికారులు హోల్డ్ లో ఉంచడం జరిగి తమ డబ్బు తమకు మీ అక్కౌంట్ లో జమ అవుతుంది అనే విషయాన్ని జిల్లా ప్రజలు గ్రహించాలి. ఫిర్యాదు విషయం లో ఎలాంటి జాప్యం చేయకూడదు. ఎన్ సిఆర్ పి పోర్టల్ లో రిపోర్ట్ చేసి సమయం లో నేరం జరిగిన విధానం గాని అట్టి నేరానికి సంబందించిన ఫోటోలు గాని స్క్రీన్ షాట్ లు గాని ఎన్ సిఆర్ పి పోర్టల్ లో తప్పని సరిగా అప్లోడ్ చేయాలి. జిల్లా ప్రజలు నేరం జరిగిన వెంటనే దానికి సంబందించిన సాక్ష్యాలను వెంటనే సేకరించాలి. రిపోర్ట్ చేసిన వెంటనే అట్టి ఫిర్యాదు సంబంధిత పోలీస్ అధికారుల దగ్గరకు వెళ్ళగా అట్టి నేరగాళ్లపైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకు జిల్లా లో సైబర్ నేరగాళ్లపైన 20 కేసులు నమోదు చేసి సుమారు 5 లక్షల డబ్బులు ఫ్రీజ్ చేయించడం జరిగింది. కావున జిల్లా ప్రజలు ఎలాంటి ఆలస్యం చేయకుండా తమ సైబర్ నేరాలను పోర్టల్ లో గాని 1930 నెంబర్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయడం వలన సైబర్ నేరం వలన పోగొట్టుకున్న డబ్బును పొందవచ్చు అని జిల్లా ఎస్పి గారు తెలిపినారు.

## ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఉద్యోగ నోటిఫికేషన్లు: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు



బోనకల్ మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే 8 సంవత్సరాల తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు గుర్తుకు వచ్చాయిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గా రావు అన్నారు. కేసీఆర్ కు ఎంతో మంది నిరుద్యోగులు చనిపోయినప్పుడు గుర్తుకురాని ఉద్యోగ నోటిఫికేషన్లు ఓడిపోతామనే భయంతోనే నోటిఫికేషన్లు వేసారే తప్పా నిరుద్యోగుల మీద ప్రేమతో కాదన్నారు. ఈ ఉద్యోగ నియామకాలు భర్తీ చేస్తారని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు నమ్మకం లేదన్నారు. ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు 30 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని అన్నారు. పిఆర్సి నివేదికలో ఒక లక్షా తొంభై ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్టు లో కేవలం 90 వేల ఖాళీలు మాత్రమే ఉన్నాయని చెప్పడం సిగ్గుచేటని రాష్ట్రంలో ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. అదేవిధంగా నియామకాలకు సంబంధించి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. బడ్జెట్లో అన్నివర్గాలకు అన్యాయం జరిగిందని, నిరుద్యోగులు ఎంతో ఆశగా ఎదురుచూసిన నిరుద్యోగ భృతి కి ఎలాంటి నిధులు కేటాయించక పోవటం అలాగే సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని, మొన్నటి వరకు ఐదు లక్షలు ఇస్తామని చెప్పి బడ్జెట్ లో మూడు లక్షలకు కుదించి రెండు లక్షల కోత విధించడం సరికాదన్నారు. సిమెంటు ఇసుక ఐరన్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మూడు లక్షల తోని ఇల్లు నిర్మాణం ఎంత వరకు పూర్తవుతుందని,వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం విద్యార్థుల స్కాలర్ షిప్ నిధులు కేటాయించకపోవడం రైతులు రుణమాఫీ చేస్తానని ఇంతవరకు కొంత మందికి రైతులకు రుణమాఫీ కాలేదని రెండు సంవత్సరాల నుంచి అర్హులైన వారికి ఆసరా పెన్షన్లు రాక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వాహనదారులు పెండింగ్ చలానాలను రాయితీ ద్వారా చెల్లించుకోండి: ఎస్సై తేజావత్ కవిత



బోనకల్, మార్చ్ 10 ప్రజా పాలన ప్రతినిధి: పలు సందర్భాలలో పోలీసులు వాహనాలకు విధించబడిన చలనాలను మార్చి నెలాఖరు లోపు చెల్లించి రాయితీ పొందాలని బోనకల్ ఎస్ ఐ తేజా కవిత అన్నారు. ఈ సంధ్బంగా ఎస్ ఐ కవిత మాట్లాడుతూ బైక్ లేదా ఆటో ఇతర వాహనంపై ఉన్న పెండింగ్ చలాన్ ఉన్నవారికి గొప్ప అవకాశం ఈ నెల 31 లోపు చెల్లించుకుంటే భారీ రాయితీ ఉన్నట్లు తెలిపారు. ద్విచక్రవాహనం,ఆటోకు 75 శాతం,మాస్క్ ధరించని చలాన్ పై 90 శాతం,ఆర్టీసీ డ్రైవర్లకు 70 శాతం,కార్లు, హెవీ,వాహనాలకు 50 శాతం,చిరు వ్యాపారులు 80 శాతం మినాయింపు ఉన్న ట్లు తెలిపారు. పెండింగ్ చలాన్లను పే టి ఏం, టి ఎస్ అన్ లైన్,మీ సేవా అన్ లైన్ సేవల ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. మండల ప్రజలు వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్ ను రాయితీ పై చెల్లించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 125వ వర్ధంతి



మంచిర్యాల టౌన్,మార్చి10 ,ప్రజాపాలన: సావిత్రి బాయి పూలే 125వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని చార్వాక ఆసుపత్రిలో గల బీసీ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ సావిత్రి భాయి భారత దేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా మహిళ విద్య కోసం ఆనాడే పాటుపడిన గొప్ప వ్యక్తని, సమసమాజ నిర్మాణం కోసం, బాల్యా వివాహాలకు, అంటరానితనానికి, సతిసహగమనానికి వ్యతిరేకంగా పోరాడి, వితంతు వివాహనాలను పొత్సహించారని అన్నారు. ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలు చేస్తూ తన ప్రాణాన్నే త్యాగం చేసిన గొప్ప వీర వనిత అని అన్నారు. నేటి మహిళలు వారిని ఆదర్శంగా తీసుకోని మహిళా అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిలా కార్యదర్శి ముత్తోజు రమేష్, సంయుక్త కార్యదర్శి గుండోజు రమేష్, బీసీ మహిళ సంఘం నాయకులు స్వాతి, రజిత, బీసీ యువజన సంఘం నాయకులు చంద్రమోహన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీదే గెలుపు: బీజేపీ అధ్యక్షులు ఆపతి రామారావు..



తల్లాడ, మార్చి 10 (ప్రజాపాలన న్యూస్): దేశంలో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపియే విజయం సాధిస్తుందని ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు అపతి వెంకటరామారావు ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ విజయం పట్ల గురువారం హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తల్లాడ ప్రధాన రహదారిలో టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ తిరుగులేని శక్తిగా ఉందని, మరొకసారి కేంద్రంలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాడవల్లి నాగేశ్వరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న పి. డి. ఎన్. బియ్యం బహిరంగ వేలం

### జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మంచిర్యాల బ్యూరో, మార్చ్ 10, ప్రజాపాలన : జిల్లాలో వివిధ సందర్భాలలో నిర్వహించిన తనిఖీలలో స్వాధీన పరుచుకున్న పి. డి. ఎన్. బియ్యంను ఈ నెల 11న ఉదయం 11.30 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) చాంబర్లో వేలం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వాధీన పర్చుకున్న 323.97 క్వింటాళ్ళ బియ్యం మంచిర్యాల, చెన్నూర్, తాండూర్, లక్షెట్టిపేట ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో భద్రపరచడం జరిగిందని తెలిపారు. వేలంకు హాజరయ్యే వారు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని పి.డి.ఎస్. బియ్యం, చక్కెర, గోధుమలు, వ్యాపారం చేసే వారు, రైస్ మిల్లర్ అయి ఉండరాదని, బేవరేజెస్, పౌర సరఫరాల సంస్థ వారు పాల్గొనవచ్చని తెలిపారు. నిర్ణయించిన ప్రకారము 50 వేల ధరావత్తు సొమ్ము చెల్లించవలసి ఉంటుందని, వేలము ముగిసిన అనంతరం చెల్లించిన సొమ్ముకు రశీదు తీసుకొని అట్టి డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వేలంలో ఎక్కువ పాట పాడి అర్హత పొందిన వారికి జిల్లా అదనపు కలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు సరుకు స్వాధీన పర్చడం జరుగుతుందని, అనుమతి ఇచ్చిన 24 గంటల లోగా పాటకు సంబంధిత మొత్తము పైకం చెల్లించి సరుకు స్వాధీన పర్చుకోవలసి ఉంటుందని తెలిపారు. వేలము జరుపుటకు ముందు రోజులలో సరుకును పరిశీలించుకొనుటకు అనుమతించడం జరుగుతుందని, వేలంపై తుది నిర్ణయం వేలము జరిపించిన అధికారికి ఉంటుందని తెలిపారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల సందర్భంగా బీజేపీ సంబరాలు



మధిర మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నాడు విజయోత్సవ ర్యాలీలో బీజేపీ విజయోత్సవ సంబరాలు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో పంజాబ్ మినహా 4 రాష్ట్రాలల్లో బీజేపీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయి లు పంచుతూ బాణాచంచ కాల్చిన బీజేపీ నాయకులు.వారు ఈ సందర్భంగామాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ లో బీజేపీ విజయం సాధించటం ఖాయం అని అందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిల్పునివటం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, రూరల్ మండలం అధ్యక్షులు గుండా చంద్ర శేఖర్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, రూరల్ మండలం ఇంచార్జ్, రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు, కొనా నరసింహారావు, కనపర్తి ప్రకాష్, పగడాల నాగేంద్రబాబు,బియ్యవరపు రామకృష్ణ, శ్యామ్, భాను ప్రసాద్,మోహనరావు,శ్యామ్ కుమార్,తదితరులు పాల్గున్నారు.

## బీజేపీ శ్రేణులు సంబరాలు



రాయికల్ ,మార్చి 10 ( ప్రజా పాలన ప్రతినిధి): దేశంలో నాలుగు రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ విజయ ఢంకా మోగించి న సందర్భంగా రాయికల్ మండల బిజెపి శ్రేణులు రాయికల్ మండల కేంద్రంలో స్థానిక గాంధీ చౌరస్తా ,బస్టాండ్, శివాజీ విగ్రహం చౌరస్తాలో టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కె .ధర్మపురి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి , మండల బాధ్యులు ముత్యం రెడ్డి డి యువ మోర్చా నాయకులు మధు, ప్రవీణ్ ,రవి ,రామకృష్ణ, మల్లేశం విట్టల్ ,భూమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దూర విద్య ద్వారా చదువుకున్న వారికి సింగరేణిలో అవకాశం: మల్రాజు శ్రీనివాసరావు



బెల్లంపల్లి , మార్చి 10 , ప్రజా పాలన ప్రతినిధి: సింగరేణి సంస్థలో ఉద్యోగం చేస్తూ ముందస్తు అనుమతి లేకుండా2.5.2011 నుండి 6.8.2021 వరకు సింగరేణి లో ఉద్యోగం చేస్తూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా చదువుకున్న వారికి సింగరేణిలో ఇంటర్నల్ గా జరిగే రిక్రూట్మెంట్ లలో అవకాశం కల్పించే విధంగా సర్క్యులర్ జారీ చేసిందని బెల్లంపల్లి ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాసరావు తెలిపారు.గురువారం "ప్రజా పాలన" ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ సర్క్యులర్ జారీ చేసిందని, ఈ సర్కులర్ ద్వారా సంస్థలో పనిచేస్తున్న దూరవిద్య ద్వారా చదువుకున్న ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,దీనివలన ఎంతో మంది చదువుకున్న యువ ఉద్యోగులకు ప్రమోషన్లు లభించే అవకాశం ఉన్నదని ఆయన అన్నారు. ఈ సర్క్యులర్ జారీ కావడానికి కృషి చేసిన టీబీజీకేఎస్ అధ్యక్షులు వెంకటరావు కు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజి రెడ్డి కి ,మరియు కెంగర్ల మల్లయ్య గార్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేద మహిళకు కూలర్ అందజేత



మంచిర్యాల బ్యూరో, మార్చి10, ప్రజాపాలన : మంచిర్యాలకు చెందిన శ్రీ హాస్య స్వచ్ఛంద సంస్థ ఓ నిరుపేద వైశ్య మహిళకు గురువారం కూలర్ ను ఉచితంగా అందజేశారు. పట్టణంలోని ఓ బట్టలదుకాణంలో పని చేసుకుంటు జీవనం సాగించుకుంటున్న పానగంటి మమతకు పదేళ్ళ కిందటే భర్త చనిపోగా నలుగురు పిల్లలను పోషించే స్తోమత లేక ఒకరిని దత్తతకు ఇచ్చారు. మిగితా ముగ్గురిలో ఇద్దరు ఆడపిల్లలను కష్టపడి పోషించి వివాహాలు కూడా చేసిందని మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న మమతను శ్రీహాస్య స్వచ్ఛంద సంస్థ సభ్యురాళ్ళు ఘనంగా సత్కరించడంతో పాటు ఆమెకు రానున్న వేసవిలో ఉపయోగపడే విధంగా ఒక కూలర్ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు శ్రీ హస్య స్వచ్ఛంద సంస్థ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ హాస్య స్వచ్ఛంద సంస్థ సభ్యురాళ్ళు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 11, మార్చి 2022

## పెరియారిస్టుల అవకాశవాదమే బీజేపీ బలం!

దక్షిణాదిన పాగా వేసే క్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రయత్నాలు విజయవంతమయ్యే సూచనలు కనపడుతున్నాయి. ఇందుకు తమిళనాడులో పెరుగుతున్న ఆ పార్టీ ప్రాభవమే తార్కాణం. తమిళనాడు లాగే ప్రాంతీయ పార్టీలదే పైచేయిగా ఉన్న తెలుగు రాష్ట్రాలు దీనిపై దృష్టి పెట్టక తప్పదు. తమిళనాడు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో (ఫిబ్రవరి 22 ఫలితాల ప్రకారం) అధికార పార్టీ డీఎంకే భారీ విజయం, అన్నా డీఎంకే ఓటమి అనూహ్యమైనవేమీ కాదు. 2019 లోక్ సభ ఎన్నికల నుంచీ డీఎంకే బలపడుతూనే ఉన్నది. చిన్నా పెద్దా 648 పట్టణాల్లో మొత్తం 12838 వార్డుల్లో డిఎంకె నేతృత్వంలోని 'సెక్యులర్ అభ్యుదయ కూటమి' (ఎస్.పి.ఎ) మూడింట రెండు వంతులకు పైగా గెలిచింది. రెండువేలకు పైగా వార్డులు మాత్రమే గెల్చిన అన్నాడీఎంకే లోగడ తనకి పైచేయి ఉన్న కొంగునాడులోనూ ఓడిపోయింది. దేశంలోకెల్లా పట్టణ జనాభా హెచ్చుగా ఉన్నందున (దాదాపు 50శాతం) తమిళనాడులో పట్టణ ఎన్నికలకూ ప్రాధాన్యత ఉన్నది. పెరియారిస్టు అన్నా డీఎంకేతో కూటమివల్లే 2021లో అక్కడ నలుగురు బీజేపీ ఎమ్మెల్యేలు గెలిచారు. ఇప్పుడు ఈ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాలకు హెచ్చరికగా పెరియారు గడ్డపై బీజేపీ ముందంజ వేసి 308 వార్డులను గెలవటం విశేషం. శశికళ, పీఎంకె, ఎండీఎంకే, విజయకాంత్, కమలహాసన్, సీమన్ వంటి నటుల పార్టీలను, బీఎస్పీనీ వెనక్కి నెట్టి, బీజేపీ మూడవ స్థానంలోకి రావటం గమనార్హం. డీఎంకే కూటమిలో భాగంగా కాంగ్రెసు 586 వార్డుల్లో గెల్చినా, వారి ఓట్లు 3.3శాతం మాత్రమే. కాగా బీజేపీవి 5.4శాతం. ఎవరితోనూ పొత్తు లేకుండా 5480 (43శాతం) వార్డుల్లో అభ్యర్థులను నిలబెట్టి, తమకు బలమైన కన్యాకుమారి జిల్లాలో 185 వార్డులే కాక, మిగతా అన్ని ప్రాంతాల్లోనూ చిన్నా, పెద్దా పట్టణాల్లో కాషాయజెండా ఎగరేసారు.రాజధాని చెన్నైలో ఒక్క వార్డులో బీజేపీ మహిళ గెలిచి ఆ పార్టీ ఖాతా తెరిచింది. గాంధీ హంతకుడు గాడ్సేని, కుల వ్యవస్థని తాను బలపరుస్తానని బాహాటంగా చెప్పి మరీ గెలవటం విశేషం. చెన్నై 30వార్డుల్లో తమది రెండోస్థానమని బీజేపీ చెప్తున్నది. హిందూత్వ రాజకీయాల పట్ల పెరియారిస్టుల అవకాశవాదానికి బీజేపీ ముదంజ ఒక సూచిక. వారి పోరాటమంతా మీడియాలోనే. దాన్ని చూసి తెలుగు 'వీరమణులు' ఇక్కడి మీడియాలో కమ్యూనిస్టు వ్యతిరేక మసాలాని కలిపి గంతులేస్తుంటారు. రాష్ట్రవ్యాప్తంగా తమ విస్తరణకు వీలు కల్పించేలా ఈసారి స్వతంత్రంగా, ఎక్కువ సీట్లలో పోటీ చేస్తామని చెప్పిన బీజేపీకి అన్నాడీఎంకే తలూపింది. ఐతే అసెంబ్లీకి రాజకీయ పొత్తు ఇక ముందూ కొనసాగుతుందని ఫలితాల తర్వాత ఇరుపక్షాలూ ప్రకటించాయి. ఆ విధంగా బీజేపి పెరుగుదలకి వీలు కల్పించినది పెరియారిస్టు అన్నాడీఏంకే యేనని గమనించాలి.'పెరట్లో కొబ్బరి చెట్టు నుంచి రోజూ దొంగతనాలు జరుగుతున్నాయి. బ్రాహ్మణిగారు దాని చుట్టూ మడి చీర కట్టి, ఇపుడెలా చేస్తారో చూస్తా అని పగటినిద్రపోయింది. లేచిచూసేసరికి కాయలే కాకుండా చీర కూడా పోయిందిట.' ఇది కోనసీమలో విన్న సామెత. తమిళనాడుని బీజేపీ నుంచి కాపాడటానికి పెరియారు వాదులు అడ్డుపడతారని కొందరు ఇలాగే భావించారు. బీజేపీ పెరియారిస్టు పార్టీల మధ్య అవకాశవాద పోటీలో తమిళనాట బీజేపీయే ముందంజ వేసింది. పెరియారిస్టులకు వ్రతం చెడ్డా ఫలం దక్కిందా అంటే అదీ లేదు. సిద్ధాంతమూ సీట్లూ రెండూ పోయాయి.ప్రస్తుతం సెక్యులరిజం జపిస్తున్న డీఎంకే మాత్రం బీజేపీకి వ్యతిరేకంగా నిలకడగా నిలుస్తుందని అనుకుంటే పొరపాటే. వాజపేయితో మొదలైన మైత్రిని డీఎంకే నేటి హిందూత్వ దశలోనూ బీజేపీతో కొనసాగిస్తూనే ఉన్నది. ఎన్నికల పొత్తు కోసం తెరచాటు యత్నాలు ఇరువైపులా సాగాయి! కరుణానిధి మరణం సందర్భంగా (2018) డీఎంకే కేంద్ర బీజేపీ నాయకులని సంతాప కార్యకలాపాల్లో పాల్గొనమని ప్రత్యేకించి ఆహ్వానించింది. మోదీ అమిత్ షాల సంతాప ప్రకటనలే కాక, కేంద్రం దేశవ్యాప్త సంతాప దినం ప్రకటించింది. నితిన్ గడ్కరీ వచ్చి పాల్గొని, మాకు డీఎంకేతో కొన్ని విషయాల్లో 'భావజాల పరమైన' ఐక్యత ఉన్నదని వారి సమక్షంలోనే ప్రకటించారు. శ్రీరాముడి విగ్రహాన్ని చెప్పులతో కొడుతూ ఊరేగించిన పెరియారు జన్మదినాన్ని సామాజిక న్యాయ దినంగా జరపాలన్న డీఎంకే ప్రతిపాదనను జైశ్రీరాం వాదులైన బీజేపి ఎమ్మెల్యేలు శాసనసభలో బలపరిచారు! మనుధర్మాన్ని వక్రీకరించారని, హిందూ మహిళలను అవమానించారనీ, అన్నాడీఎంకే హయాంలో దళితులపై కేసులు పెట్టి అరెస్టులు చేసారు. ఎన్నికల రాజకీయాల చిత్రాలివి! అన్నాడీఎంకేకి బీజేపీతో జట్టు కట్టి వ్రతం చెడినా అసెంబ్లీ ఎన్నికల్లో ఫలం దక్కలేదు. ఈసారి తమ నెలవైన 'కొంగునాడు'లో (కోయంబత్తూరుసేలంఈరోడ్ ప్రాంతం) పొత్తు లేకుండా పోటీ చేయనివ్వటంతో బీజేపీ అక్కడ 12శాతం ఓట్లు తెచ్చుకొని ముందంజ వేసింది. పెరియారు జపం చేస్తూనే అన్నాడీఎంకే ఆత్మహత్యా సదృశంగా బీజేపీకి తోడ్పడుతున్నది. బాహాటంగా దళిత వ్యతిరేక కులతత్వాన్ని ప్రదర్శించిన పీఎంకే రెండు ద్రవిడ పార్టీల సాయంతో ఎదిగి, పెరియారు గడ్డపై 126 వార్డుల్లో గెల్చి, ఇతర ప్రాంతీయపార్టీలను వెనక్కి నెట్టింది. 69శాతం రిజర్వేషన్లతో సామాజిక న్యాయంలో ముందువరసలో ఉన్నదని చెప్పుకొనే తమిళనాడులో పాలకవర్గాలు పెరియారు జపం చేస్తూనే అత్యంత అభివృద్ధి నిరోధక పాత్రను నిర్వహిస్తూ వచ్చాయి. 1968 కీళవెన్మణి దళితులపై మారణకాండ అన్నాదురై హయాంలోనే జరిగిందని గుర్తుచేసుకోవాలి. ఆ హంతకులంతా శిక్షలు పడకుండా తప్పించుకున్నారు. దానికి పోలీసు, న్యాయవ్యవస్థల పూర్తి సాయం ఉంది. ఈ అన్ని దశాబ్దాలూ అధికారంలో కొనసాగిన ద్రవిడపార్టీలే అన్నివిధాలా సహకరించాయి. దళితులతో కులాంతర వివాహాలను వ్యతిరేకించే దేశంలోనే ఏకైక పార్టీ పీఎంకేతో రెండు పార్టీలూ చేతులు కలుపుతూ వచ్చాయి. 201620 మధ్యకాలంలో 300మంది దళితులు కులం దాడుల్లో హత్య చేయబడిన తమిళనాడుతో ఏ (బీజేపీ పాలిత) రాష్ట్రమూ పోటీ పడజాలదు. అంతేకాదు, ఆ హత్యల్లో అక్కడి ప్రభుత్వాలు పాలుపంచుకున్నాయని హక్కుల ఉద్యమనేత ఆనంద్ తెల్తుంబ్డే 2011లోనే ఒక నిజనిర్ధారణ కమిటీ రిపోర్టులో చెప్పారు. వందలాది గ్రామాల్లో హొటళ్లలో రెండు గ్లాసుల విధానాన్ని అమలు చేస్తూ, అంత్యక్రియల్లోనూ శ్మశానవాటికల్లో సైతం కులవివక్ష పాటించే, దళితులపై దౌర్జన్యాలు చేస్తున్న రాష్ట్రం తమిళనాడు అని మద్రాసు హైకోర్టు కేసుల్లో స్పష్టమైంది. అంతేకాదు, ఈ చేదునిజాలు బైటపడకుండా, చర్చకు రాకుండా చూస్తున్న బిగ్ మీడియా అక్కడ ఉంది. సామాజిక న్యాయంలో ముందున్న రాష్ట్రంగా చెప్పుకొనే చోటనే ఇదంతా. శూద్రులకూ మత, ఆధ్యాత్మిక రంగాల్లో పైచేయి ఉండాలంటున్నారు కొందరు మేధావులు. తమిళనాడు పెరియారిస్టు ప్రభుత్వాల ఆధ్వర్యంలో 44000 గుడులే కాక, వేదపాఠశాలలు, ఆధ్యాత్మికవిద్య సాగుతున్నాయి. పూజారులకు వేతనాలు, శిక్షణ ఇస్తున్నారు. కాగా 20శాతంగా ఉన్న దళితులపై వివక్ష, అణచివేత స్వేచ్ఛగా సాగుతున్నాయి. తెలుగు అభ్యుదయవాదులు గమనించాల్సిన వాస్తవాలివన్నీ.

# ప్రభువుల ఆంక్షలు, పరస్పర అవసరాలు!




పదిసంవత్సరాల కిందట ఇరాన్ రాజధాని టెహరాన్‌లో జరిగిన అలీనదేశాల సదస్సుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ వెంట వెళ్లిన పాత్రికేయ బృందంలో ఈ వ్యాసకర్త కూడా ఉన్నాడు. ఆ సందర్భన ఒక గొప్ప, ప్రత్యేకమైన అనుభవం. అమెరికా ఆంక్షలు విధించిన దేశంలో పరిస్థితి ఎట్లా ఉంటుందో ప్రత్యక్షంగా చూడడానికి అది ఒక అవకాశం కల్పించింది. అమెరికా ఉగ్రవాదం అన్న శీర్షికతో ఆ సదస్సులో ఏర్పాటు చేసిన ప్రదర్శన, రూఢిపడిన అసత్యాలను బద్దలు కొట్టింది. వీసా, మాస్టర్ కార్డ్ చెల్లవు, గూగుల్, మైక్రోసాఫ్ట్ పనిచేయవు. డాలర్ బంగారం. కనిష్ఠమైన విలువతో దేశీయ కరెన్సీ. అయినా, ఆ దేశం బతికింది. తనను రాజకీయంగా ఏమాత్రం సమర్థించని గల్ఫ్ దేశాలలోనే, ప్రత్యేకమైన మార్గాల ద్వారా ఆంక్షలను అధిగమించే మార్గాలను కనిపెట్టింది. కట్టడి బిగుసుకున్నప్పుడు రహస్యాన్ని ఆశ్రయించకతప్పదు. అట్లా, ఇరాన్‌కు అప్పుడు అవసరమైన రహస్య మిత్రుడు భారత్. భారత్‌కు, ఇరాన్‌కు సహస్రాబ్దాల స్నేహం. నరవర్గ వారసత్వంలోనూ, భాషావర్గ వారసత్వంలోనూ ఉత్తరభారతదేశమూ, పర్షియా సోదర ప్రాంతాలు.రెండు అగ్రరాజ్యాలూ మంచి ఊపు మీద ఉన్నప్పుడు కూడా, భారతదేశానికి తన సొంత ఆశలు తనకు ఉండేవి. దక్షిణాసియా ప్రాంతంలో పెద్దన్నగా వ్యవహరించాలని, కొన్నిటిని చేరదీయాలని, కొందరిని అదుపుచేయాలని, ఆర్థికంగా కూడా బలశాలి కావాలని మనదేశాన్ని పాలించిన శక్తులో, వ్యక్తులో అనుకున్నారు, ఆ ఆశలకు అనుగుణమైన కొన్ని సంఘటనలను, చర్యలను చరిత్రలో చూడవచ్చు. అట్లాగే, ఇరాన్ నుంచి చమురును నేరుగా తెప్పించుకోవడానికి ఒక ప్రత్యేక మార్గాన్ని, ఒక ఓడరేపును కూడా ఏర్పాటు చేసుకోవాలని భారతదేశం సంకల్పించింది. 1979లో ఇస్లామిక్ విప్లవం దగ్గర నుంచి, ఇరాన్ ఆర్థిక పరిస్థితులు అనేక ఒడిదుడుకులకు లోనయ్యాయి. అమెరికాతో నిత్యవైరం మాత్రమే కాక, ఇరాక్‌తో సుదీర్ఘకాల యుద్ధం ఆ దేశాన్ని బలహీనపరిచింది. భారత్–, ఇరాన్‌ల నడుమ ద్వైపాక్షిక సంబంధం ఉభయతారకంగా పనిచేసింది. ఇరాన్‌కు గోధుమలు కావాలి. భారత్‌కు చమురు కావాలి. అలీన సదస్సు తీర్మానాలు, చర్చలు సరే, భారత దౌత్యప్రతినిధులకు, వాణిజ్యరంగ ప్రతినిధులకు కావలసింది ఒకటే, గోధుమలు–చమురు వస్తుమార్పిడి ఒప్పందం కుదిరిందా లేదా అన్నదే వారికి ఆసక్తి. సహజంగానే మీడియా కూడా ఆ అంశం మీదనే గురిపెట్టింది. ఆంక్షల నడుమ బేరాలాడలేని స్థితిలో ఉన్న ఇరాన్‌కు గోధుమల ఎగుమతి భారత్‌కు మంచి లాభసాటి వ్యవహారం. చారిత్రక అనుబంధం సరే, దాన్ని ఆర్థిక సంబంధంలోకి అనువదించుకోకపోతే ఏమిలాభం? రష్యా మీద ఇప్పుడు, అమెరికా, దాని అనుచర దేశాలు విధిస్తున్న ఆంక్షలను చూస్తుంటే, చరిత్ర మరొక విడత ఆవృత్తమవుతున్నదనిపిస్తుంది. యుద్ధాల చేత, ఆక్రమణల చేత కునారిల్లిపోయిన ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలే, బతికి బట్టకట్టడమే కాక ప్రతిఘటన కూడా ఇవ్వగలిగాయంటే, పీకలదాకా అణ్వస్త్రాలను కలిగి, అనేక మంది బాహాటపు, రహస్యపు మిత్రులను కలిగిన రష్యా ఆంక్షల వల్ల అణగారిపోతుందా? రష్యాతో కూడా చారిత్రక మైత్రి, సైనిక వాణిజ్యం కలిగి ఉన్న భారత్ అమెరికా ఆంక్షలను గౌరవించగలుగుతుందా? తన ఆంక్షలను గౌరవించకుంటే శత్రుదేశమే అన్న అమెరికా నిర్వచనం నుంచి తాను మినహాయింపు పొందగలుగుతుందా? 2014లో రష్యా క్రిమియాను ఆక్రమించుకున్న తరువాత కూడా అమెరికా కొన్ని ఆంక్షలు విధించింది. నేల మీద నుంచి ఆకాశ లక్ష్యాల వైపు దూసుకుపోయే ఎస్ 500 క్షిపణి వ్యవస్థను రష్యా నుంచి ఎవరూ కొనగూడదన్నది ఆ ఆంక్షల ఉద్దేశ్యాలలో ఒకటి. కానీ, భారతదేశం కొన్నది. పంజాబ్‌లోని ఐఎఫ్ స్థావరంలో దాన్ని నెలకొల్పింది కూడా. తన ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే దేశాలను అదుపు చేయడానికి రూపొందించిన 'కాట్సా' చట్టాన్ని ఇండియా మీద కూడా ప్రయోగించాలి, కానీ, చూసీ చూడనట్టు ఉండాలని నిర్ణయించుకున్నది. రష్యా చమురు కొనకూడదని అమెరికా తీసుకున్న నిర్ణయం, నేరుగా ఆ దేశపు యుద్ధయంత్రం గుండెల్లోకి దించిన అస్త్రం అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ వ్యాఖ్యానించాడు. ఒక దేశం ఏ వనరుల మీద అయితే ఆధారపడుతుందో, ఆ వనరులకు అమ్మకాలు కొనుగోళ్లు నిషేధిస్తే, యుద్ధయంత్రమేమిటి, సమాజయంత్రమే గిలగిలలాడుతుంది. రష్యాకు చమురు పెద్ద వాణిజ్య వనరే కానీ, ఇంకా ఇతర ఆధారాలు కూడా ఆ దేశానికి ఉన్నాయి. రష్యా గోధుమ తదితర ఆహార ఎగుమతులు కూడా పెద్ద ఎత్తున చేస్తుంది. ఇక యుద్ధసామగ్రి సంగతి చెప్పనక్కరలేదు. చమురు తప్ప మరొకటి లేని దేశాలను ఆంక్షలు మరీ ఊపిరాడకుండా చేస్తాయి. మూడుదశాబ్దాల కిందట కువాయిట్ మీద దాడి చేసిందన్న కారణంతో, అమెరికా ఇరాక్ మీద మొదటి గల్ఫ్ యుద్ధం చేసింది. ఆ తరువాత అనేక ఆంక్షలు పెట్టింది. యుద్ధంలో జరిగిన మరణాలకు కొన్ని రెట్లు ఆంక్షల కారణంగా జరిగాయి. మందులు, పోషకాలు దొరకక పదిలక్షల మంది పిల్లలు మరణించారని నివేదికలు చెబుతాయి. ఆ సమయంలో, ఇరాక్ చమురును ఆహారపదార్థాల కోసం, మందుల కోసం అమ్ముకోవచ్చు అంటూ అమెరికా 'మహా మానవతాదృష్టితో' ఒక పథకాన్ని ప్రారంభించింది. అంతే కాదు, తన యుద్ధఖర్చులను రాబట్టుకోవడానికి చమురు అమ్మకాలను అనుమతించింది. ఆ కాలంలో భారతదేశం కూడా ఆ పథకాన్ని అవకాశం చేసుకుని ఇరాక్‌కు ఆహారాన్ని, మందులను సరఫరా చేసింది. అమెరికా పర్యవేక్షణలో జరిగే సరఫరాలకు తోడు, సద్దాం హుస్సేన్ అగ్రరాజ్యం కన్ను గప్పి, ఐక్యరాజ్యసమితి అధికారులకు, వివిధ దేశాల రాజకీయవాదులకు ప్రోత్సాహకాలు ఇచ్చి దేశంలోకి కొన్ని నిత్యావసరాలను రప్పించుకున్నారు. తరువాత కాలంలో విదేశాంగ మంత్రి అయిన నట్వర్ సింగ్ కూడా ఇరాక్‌కు అక్రమంగా మేలుచేశాడని, ఐక్యరాజ్యసమితిలో ఇరాక్ ప్రయోజనాల కోసం అందుకే మాట్లాడాడని వివాదం కూడా నడిచింది. లంచం ఇచ్చారో లేదో పుచ్చుకున్నారో లేదో కానీ, వర్ధమానదేశాల మధ్య ఉండే ఒక బంధం ఏదో పనిచేసిందని కూడా అనుకోవచ్చు. అమెరికా ఆంక్షలను ఏదో ఒక పద్ధతిలో అధిగమించడానికి, తద్వారా సొంత లాభం కూడా కొంత చూసుకోవడానికి భారతదేశం వెనుకాడదని అర్థం చేసుకోవడానికి ఇరాన్, ఇరాక్ రెండూ కూడా ఉదాహరణలే.ఇప్పుడిక రష్యా. రష్యా నుంచి మనకు గ్యాస్ కావాలి. చమురూ కావాలి. ఉక్రెయిన్ నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ కావాలి. ఇవన్నీ చిన్న విషయాలు. ప్రచ్ఛన్నయుద్ధం, భారత్–సోవియట్ ఒప్పందాలూ ముగిసిపోయి మూడుదశాబ్దాలు గడచినా, భారతీయ ఆయుధాగారం ఇంకా సగానికి పైగా రష్యన్ ఉత్పత్తులతోనే నిండి ఉంది. వీటిలో తాజా కొనుగోళ్లు ఉన్నాయి. వాటి చెల్లింపులు దశలవారీగా సాగుతున్నాయి. అట్లాగే, ఉపయోగంలో ఉన్న ఆయుధసామగ్రికి నిరంతర నిర్వహణసేవలు కావాలి. వాటిని రష్యన్‌లే అందించాలి. ఇప్పుడు బైడెన్ దొరగారు ఆదేశించారని లేదా సందేశించారని, రష్యాతో ఆర్థిక లావాదేవీలు భారతదేశం విరమించుకోగలదా? ఉన్నట్టుండి, రష్యాతో రక్షణ సంబంధాలు తెంచుకుంటే, భారత్ నిరాయుధం కాదా? మరి ఖ్వాడ్ ఒప్పందం ద్వారా, చైనాను కట్టడి చేయాలనుకునే సంకల్పానికి అది విఘాతం కాదా? కాబట్టి, రక్షణ నిపుణులు, విశ్లేషకులు అందరూ, చాకచక్యంగా అమెరికా ఆంక్షలను తప్పించుకోవాలన్న సలహానే భారత్‌కు ఇస్తున్నారు. కానీ, దేశంలో ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో రష్యా వ్యతిరేక మనోభావాలు బలంగా ఉన్నాయని అంటున్నారు. ఒకప్పుడు, ఇరాక్‌కు ఆయుధసరఫరాలు అందించే అమెరికన్ విమానాలకు ఇంధనం నింపినందుకు భారతప్రభుత్వం దోషిగా నిలబడింది. కువాయిట్ మీద ఇరాక్ దాడిని దుస్సాహసం అంటూనే దాన్ని అర్థం చేసుకోగలిగిన ఔదార్యాన్ని నాడు మెజారిటీ రాజకీయవాదులు ప్రదర్శించారు. సుదీర్ఘకాలం భారత్ అనుసరించిన అంతర్జాతీయ విధానాల నేపథ్యం, అమెరికన్ సామ్రాజ్యవాద వ్యతిరేకత దేశ చింతనలో ఒక విలువగా ఉండడం అందుకు కారణమై ఉండవచ్చు. ఈ మూడు దశాబ్దాల కాలంలో మన దేశంలో విలువలు మారిపోయాయి. లోతైన వివేచన, చారిత్రక అవగాహన లోపించి, మీడియా ప్రభావంలోనూ, ఆధునిక జీవనశైలుల ప్రలోభంలోనూ ఉద్వేగాలు తమపై చేసే స్వారీలో కొట్టుకుపోతున్నారు. బాధిత దేశంగా ఉక్రెయిన్ మీద సానుభూతి చూపడం సరైన మానవీయ స్పందనే, సందేహం లేదు. కానీ, గతంలో జరిగిన దురాక్రమణల్లో మన స్పందనలు ఇట్లా ఉన్నాయా, ఇప్పుడు రష్యాను నిందించినట్టుగా ఎప్పుడైనా అమెరికాను మాట అనగలిగామా అని కూడా దేశంలోని అభిప్రాయకర్తలు తరచిచూసుకోవాలి. అన్నిటికంటె హాస్యాస్పదం, రష్యా వాదనను కూడా వినిపించేవారిని కమ్యూనిస్టులని ఆరోపించడం. రష్యాను ఏకపక్షంగా వ్యతిరేకిస్తున్నవారే కమ్యూనిజంపై తమ వ్యతిరేకతను ఇట్లా తీర్చుకుంటున్నారేమోననిపిస్తుంది. రష్యా, చైనా ఫక్తు పెట్టుబడిదారీ దేశాలు. చరిత్రను తనకు అనుగుణంగా వ్యాఖ్యానించుకుని తిరిగి రష్యన్ సామ్రాజ్యాన్ని నిర్మించే ప్రయత్నం చేస్తున్నాడు పుతిన్. నాటో వచ్చి పక్కలో డేరా వేస్తే ఊరుకుంటాడా మరి! మధ్య వైష్ణవుడికి నామాలెక్కువ అని, గతంలో సోవియట్ కూటమిలో ఉండి, తరవాత నాటోలో చేరిన పోలండ్, తన దగ్గర ఉన్న మిగ్ 29 యుద్ధ విమానాలను ఉక్రెయిన్‌కు ఇవ్వనా అని అమెరికాను అడిగింది. వద్దు, వద్దు తొందరపడకు,– అంటూ అమెరికా వారించింది. ఒకసారి మూడో దేశం సాయం అందించిందంటే, అది కూడా యుద్ధంలో దిగినట్టేనని రష్యా భావిస్తుందని అమెరికాకు తెలుసు. అది ఆచితూచి అడుగు కాదు, అణుయుద్ధ భయం. జెలెన్ స్కీ 'నాటో' ఆలోచన విరమించుకుంటే, కథ వెంటనే సుఖాంతం. లేకపోతే, చమురు పీపా 300 కావడం ఖాయం, తటస్థతతో సంపాదించుకున్న పలుకుబడితో మనకు రష్యా చవుక చమురు వస్తే తప్ప!

# దేవుడి పధఘట్టనల కింద



ఏ నీడా పారాడదు
వెలుతురు లేని చోట.
ఆమె నీడ కాదు–
కలజి
ఎపుడో నా మనసు
తీసుకున్న సెల్ఫీ.
ఆమె కల కాదు–
వేసవిజి
కౌగిలి నిండా కన్నీరే.
ఆమె వేసవి కాదు–
ఎంత ఆకాశమైనా
ప్రేమంతా భూమికోసమే.
ఆమె ఆకాశం కాదు–
విఫల ప్రేమ
కాలం కొసన
వేలాడే నరకం.

ఆమె విఫణి ప్రేమ కాదు–
గాయం
ప్రవహించే నది
ఆలాపన.
ఆమె గాయం కాదు–
శిలజి
తథాగతుని వాగ్దానం
సౌందర్య శిల్పం.
ఆమె శిల కాదు–
దాహం
బుద్ధి విదేశీ మద్యం.
ఆమె దాహం కాదు–
దేవుని పధఘట్టనల కింద
చిట్ట చివరి వాక్యం
కాదన్నవన్నీ ఆమేనని
భూత వర్తమాన భవిష్యత్తుల్లేని

మతగ్రంథమే ఆమె అని
ఒక తిరుగులేని శాసనం!?
ఒక ధిక్కారం అవసరమైన చోట

బానిసత్వం స్వేచ్ఛగా వర్ధిల్లితున్న చోట
ఆమె ఎవరు?ఆమె ఏమిటి?
ఆమె ఎక్కడ?.

# రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు అన్యాయం

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్**
**కలెక్టరేట్ ఎదుట ధర్నా ,కలెక్టర్ కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 10 (ప్రజాపాలన, ప్రతినిధి) : రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రెండు శాతం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట దర్నా నిర్వహించి, జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని 60 శాతం ఉన్న బీసీలకు కేవలం రెండు శాతం మాత్రమే నిధులు కేటాయించారని అన్నారు. ప్రభుత్వం బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. 4 సం లుగా బీసీ కార్పొరేషన్ రుణాలకు ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ 2018 నుండి ఇప్పటివరకు ఏ ఒక్క సబ్సిడీ లోన్ కూడా మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కులాల కోసం 11పెదరేషండ్లు ఏర్పాటు చేసినప్పటికీ నిధులు కేటాయించకపోవడం, పాలక మండలిని కూడా నియమించలేదన్నారు. గత 2 సం రాల నుండి పెండింగ్లో ఉన్న బీసీల కళ్యాణ లక్ష్మి , స్కాలర్ షిప్లను, ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్, నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగుల సుప్రజా, విద్యార్థి సంఘం అధ్యక్షుడు లవ్ కుమార్, మండల అధ్యక్షుడు కృష్ణ మూర్తి, రైతు సంఘం నాయకుడు మారుతి పటేల్, శైలేందర్, శ్రవణ్, రోజా, కృష్ణ, తరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)ల సమస్యలు పరిష్కరించాలి

**విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు**
**జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 09 (ప్రజాపాలన, ప్రతినిధి) : విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ సంఘం నాయకులు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుత 2022, 23, బడ్జెట్లో రూ 2 వేల కోట్లు కేటాయించాలని కోరారు. వడ్రంగులు చాలామంది కర్ర పని మీదనే ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి వారిని అటవీశాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వీరికి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దేవాలయాలలో పనిచేస్తున్న పురోహిత ఉత్పత్తికి విశ్వబ్రాహ్మణులను తీసుకోవాలన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) జిల్లా గౌరవ అధ్యక్షులు తూమోజు సురేష్ చారి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరామోజు భాస్కరా చారి, బట్టు పెల్లి అశోక్ చారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటయ్య, జిల్లా కార్యదర్శి ఎస్ వేణు గోపాల్, కస్తూరి రమేష్, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి :డా.కోట రాంబాబు



మధిర మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు స్థానిక కె వి ఆర్ హాస్పిటల్ నందు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు లిడా కోట రాంబాబులి సావిత్రిబాయి పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా రాంబాబు మాట్లాడుతూ.. సమాజంలోని అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళా విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే , ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే గారని, ఆడపిల్లల చదువుకోసం వారు నిరంతరం కృషి చేశారని వారు స్మరించుకున్నార ఈ కార్యక్రమంలో నంద్రు శ్రీను ,గుండ్ల రత్నబాబు,హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన బి.ప్రభాకర్



వికారాబాద్ బ్యూరో 10 మార్చి ప్రజాపాలన : జిల్లా పౌర సంబంధాల అధికారిగా బూరన్ ప్రభాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు క్రితం రంగారెడ్డి జిల్లాలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేసిన వీరికి సమాచార పౌర సంబంధాల శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ పదోన్నతి కల్పించి వికారాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న సహాయ పౌర సంబంధాల అధికారి పోస్ట్ ను భర్తీ చేయడం జరిగినది. గతంలో కూడా వికారాబాద్ జిల్లాలో తన సేవలను అందించడం జరిగినది.

## కార్మికులకు పని భారం పెంచే సర్క్యులర్ 48 ను వెనక్కి తీసుకోవాలి: సిఐటియు



ఇబ్రహీంపట్నం మార్చ్ 10 ప్రజా పాలన ప్రతినిధి :కార్మికులకు పని భారం పెంచే సర్క్యులర్ 48 ను వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ పొచమోని కృష్ణ డిమాండ్ చేశారు. కార్మికులకు పని భారం పెంచే సర్క్యులర్ 48 ను వెనక్కి తీసుకోవాలని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంచాల మండలం లోయపల్లి లో ఆ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ మండల కన్వీనర్ పొచమోని కృష్ణ, తెలంగాణ గిరిజన సంగం జిల్లా అధ్యక్షులు కొర్ర శ్రీనివాస్ నాయక్, జీపి యూనియన్ జిల్లా అధ్యక్షులు గ్యార పాండు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా వారిచే 12 గంటల పనిచేస్తూ వెట్టి చేయించుకుంటున్నారు. %జ×ఖ% పోరాట ఫలితంగా 8500 వేతనాలు సాధించుకున్నామని చెప్పారు. 8500 లు ఇస్తున్నమనే సాకుతో ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జనాభ ప్రాతిపదికన ప్రకారం గ్రామ పంచాయతీ లలో తక్కువ సిబ్బంది ఉన్నారని అన్నారు. తక్కువగా ఉన్న సిబ్బంది పనులు చేయలేక పోతున్నారని అన్నారు. దీంతోపాటు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు , అంగనివడిలు, ఆసుపత్రులు, దేవాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలన్నీ గ్రామ పంచాయతీ సిబ్బందే శుభ్రం చేయాలని సర్క్యులర్ 48 ని తీసుకొచ్చారని అన్నారు. ఈ సర్క్యులర్ ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అందుకే ఆ సర్క్యులర్ పత్రాలను దగ్ధం చేయడం జరుగతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆ సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ యూనియన్ జిల్లా నాయకులు ఖాజపాష, నాయకులు కృష్ణ, రెడ్య, శాలమ్మ, కార్మికులు కుమార్, బీమా, కమల,కమలమ్మ, రుప్లి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లోనే సుఖ ప్రసవం



మధిర మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం దెందుకూరు గ్రామంలో గురువారం నాడుపిహెచ్సి దెందుకూరు నందు గర్భిణీ స్త్రీ లను పిహెచ్సి వైద్యులు డా శశిదర్ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఇందలి గర్భిణీలు ఫుల్ టర్మ్ అనగా నెలలు నిండి డెలివరీ కి సిద్ధంగా ఉన్న ఖమ్మ%శీ%పాడుకు చెందిన గర్భిణీ స్త్రీ ఒకరిని సుఖ ప్రసవ నిమిత్తం,గతంలో మొదటి కాన్పు ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ నందు సిజేరియాన్ ఐన కేసు ఈసారి కూడ సీజేరియన్ ఆపరేషన్ అవసరం కనుక ఖమ్మం ప్రధాన హాస్పిటల్ కు పంపినారు అని డా శశిధర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఒ ఎస్ గోవింద్ హెల్త్ సూపర్ వైజర్ సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య హెల్త్ విజిటర్ బి కౌసల్య స్టాఫ్ నర్స్, రజని సృజన ఎఎన్ఎమ్ లు జయమ్మ భారతి,వి విజయకుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగి ఆదిత్యనాథ్ గెలుపు దేశానికి దిక్సూచి

**మాజీ మంత్రి బీజేపీ నాయకులు ఏ చంద్రశేఖర్**



వికారాబాద్ బ్యూరో 10 మార్చి ప్రజాపాలన : ఐదు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో నాలుగు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ విజయఢంకా మోగించనున్నదని మాజీ మంత్రి బీజేపీ నాయకులు కె చంద్రశేఖర్ జోస్యం చెప్పారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి స్వగృహంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు తోటి గల సదానంద రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సరళిని బట్టి చూస్తే నాలుగు రాష్ట్రాలలో విజయ ఢంకా మోగించి ఏ అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో వరుసగా రెండవసారి గెలుపు అందుకోనున్నదని వివరించారు. సీఎం కేసీఆర్ ఉత్తరప్రదేశ్ పాలతో మాయమాటలు చెప్పి ప్రజలను వంచించడం లో దిట్ట అనే విమర్శించారు. ప్రధాని మోదీని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ని బిజెపి పార్టీని జేపీ నడ్డాను నీచంగా విమర్శించడం సీఎం కేసీఆర్ కు మంచిది కాదని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ చెప్పేదొకటి చేసేది మరొకటి ఉంటుందని ఎత్తిచూపారు తెలంగాణ ప్రజల అభివృద్ధి ఆకాంక్ష భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని చెప్పారు నాలుగు రాష్ట్రాల్లో గెలుపుకు సహకరించిన ప్రతి కార్యకర్తకు శుభాభివందనాలు. జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 120 ఎంపీ సీట్లు గల 4 రాష్ట్రాలలో బిజెపి ఆధిక్యతను ప్రదర్శించడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతుల ఉద్యమంతో బిజెపిని అంశాలని ప్రయత్నించినా వారి కుట్రలు ఫలించలేదని వివరించారు కులమతాలకు అతీతంగా ప్రజలు బీజేపీని ఆశీర్వదించారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పట్టణ మండల బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ విజయోత్సవ సంబరాలు



మంచిర్యాల టౌన్,మార్చి10,ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు పంజాబ్ లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికార దిశగా అత్యధిక సీట్ల సాధించి అధికారాన్ని చేజిక్కించుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బాణాసంచాలం పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నల్లా నాగేంద్ర ప్రసాద్ గారూ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ పార్టీ అన్న వారికి పంజాబ్ ఫలితాలు చెంప పెట్టు లాంటివి అన్నారు. ఈరోజు ఈ ఫలితాలతో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీగా అవతరించిందని ఈ సందర్భంగా యావత్ ఆమ్ ఆద్మీ పార్టీ కుటుంబ సభ్యులందరికీ కూడా ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల జిల్లా తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఢిల్లీలో చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలనే ఈరోజు పంజాబ్ ప్రజలకి చూపించి పంజాబ్ లో ఏం చేయబోతున్నామో ప్రజలకు వివరించి ఈరోజు పంజాబ్ ప్రజల యొక్క మన్ననలను ఆమ్ ఆద్మీ పార్టీ పొందిందన్నారు. గోవా రాష్ట్రంలో కుడా రెండు సీట్లను ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకుంది అని అన్నారు. రానున్న రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అన్ని రాష్ట్రాలతో పాటు మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ అవినీతి పరమైన కేసీఆర్ ప్రభుత్వం పై పోరాడుతుంది అన్నారు. అదే విధంగా పంజాబ్ కి కాబోయే ముఖ్యమంత్రి సర్దార్ భగవంత్ మాన్ కు గెలిచినా ప్రతి ఎమ్మెల్యే లకు శుభాకాంక్షలు తెలిపారు, విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల జిల్లా తరపున దన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది తిరుపతి, ఎండి అర్ఫత్, చింతపండు సాయి కుమార్, మిడివెల్లి సతీష్, అడెపు కుమారస్వామి, నల్లా సాయి కుమార్, రుద్రతేజ, దుర్గం ప్రవీణ్, రాజేష్, వినోద్, అషు, వంశీ, సందీప్, సాయి, ఇర్ఫాన్, ప్రశాంత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిన లక్ష ఉద్యోగాలు ఎవరు మింగారు?: రేవంత్‌రెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**

బిశ్వాల్ కమిటీ రిపోర్ట్ ప్రకారం తెలంగాణలో ఖాళీలు లక్ష 91 వేలు ఉన్నాయన్నారు. ఇప్పుడు భర్తీ చేస్తామంటున్న ఖాళీలు పోను మిగిలిన లక్ష ఉద్యోగాలు ఎవరు మింగారు? అని ప్రశ్నించారు. 61 శాతం ఉద్యోగులతోనే నడుపుతున్నారని చెప్పారు. ఉద్యోగంలేని వారికి నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఏమైంది? అని ఆయన ప్రశ్నించారు. లక్షా 91వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## కుల సంఘ భవన నిర్మాణానికి నిధుల మంజూరు చెక్కు అందచేత



కోరుట్ల, మార్చ్ 10 ( ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామం లో కుల సంఘం యొక్క భవన నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్యే నిధుల నుండి 1,64,036/- మంజూరు చేశారు. గురువారం రోజున గ్రామ సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య ,ఉప సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి చేతుల మీదుగా కుల సంఘ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బద్దం రాజేశం, టీఆర్ఎస్ నాయకులు ముత్యపు శేఖర్, మురళీధర్ రెడ్డి, సంఘం సభ్యులు,భూమి అజయ్, గరిగే రాజేశం, సైదా గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## రీడ్ కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలి



కోరుట్ల, మార్చ్ 10 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలంలోని మోహన్ రావుపేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. కరోనా వల్ల లాక్డౌన్ పరిస్థితుల నేపథ్యంలో రెండు ఏళ్ళ తర్వాత మొదటి కాంప్లెక్స్ సమావేశం ప్రధానోపాధ్యాయురాలు కె.లలిత ఆధ్వర్యంలో జరిగినవి. ఈ సమావేశంలో సముదాయ పాఠశాలలో నిర్వహించబడుతున్న రీడ్రీడ్ ( రీడ్ ఎంజాయ్ అండ్ డెవప్మెంట్ ) 100 రోజుల కార్యక్రమ అమలు తీరు,స్వచ్ఛ విద్యాలయ్, స్వచ్ఛ పాఠశాల,ఎక్ భారత్ శ్రేష్ట్ భారత్,బడి బయటి పిల్లల స్థితి,ఎఫ్ ఏ 1, యస్ ఏ 1 మార్కులు పాఠశాలల వారీగా సాధించిన ప్రగతి అంశాలపై రిసోర్స్ పర్సన్స్ అందే శివప్రసాద్, అశోక్,రాజ్ కుమార్,రమేష్,ప్రభాకర్ లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సముదాయ పాఠశాలల ఉపాధ్యాయులు, సి.ఆర్.పి లు పి.గంగాధర్, దేవేందర్ లు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన మునిసిపల్ చైర్మన్ జక్కుల శ్వేత



బెల్లంపల్లి మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మున్సిపాలిటీ లోని 11 వ వార్డ్ లో నివసిస్తున్న ఆర్.ధనుంజయ్ కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన 60 వేల రూపాయల చెక్కును గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు స్వయంగా వారి ఇంటికి వెళ్ళి అందించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస సీనియర్ నాయకులు శ్రీధర్ , వార్డ్ మహిళ కార్యదర్శి సుజాత , తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు రాణించినప్పుడే దేశాభివృద్ధి

**జై మహాభారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు**
**భగవాన్ అనంత విష్ణుదేవ ప్రభూజీ**




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : పురుషులతో సమానంగా మహిళలు రాణించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని జై మహాభారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు భగవాన్ అనంత విష్ణుదేవ ప్రభూజీ అన్నారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వైకుంఠ ట్రస్ట్, జై మహాభారత్ పార్టీ మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో గురువారం భగవాన్ అనంత విష్ణుదేవ ప్రభూజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబన కోసం మహిళలు సంఘటితం కావాలని, ఒంటరి మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన పలువురు మహిళలను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మేడిపల్లి, మార్చి 10(ప్రజాపాలన ప్రతినిధి) :తెరాస రాష్ట్ర నాయకులు డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి. చంద్రశేఖర్ రెడ్డి సతీమణి కంచర్ల అరుణ రెడ్డి కేక్ కట్ చేయించి కేక్ తినిపించారు. పుట్టిన రోజు సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెరాస నాయకులు గడ్డం రవికుమార్, మురళీధర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఫైజల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ ఎన్నో సామాజిక సేవలు నిర్వహిస్తూనే పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజల సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం: టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ )



ఇబ్రహీంపట్నం మార్చి తేది 10ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలలో మరియు స్థానిక ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో బొంగ్లూర్, ఎంపీ పటేల్ గూడ,ఉప్పరిగూడా పోచారం,ఎలిమినేడు,తులేఖాలన్, నాగన్ పల్లి రాయిపోల్, గ్రామాలలో రాష్ట్ర సీఎం కెసిఆర్ ముఖ్యమంత్రి నిదికి స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో పలువురు అర్జీ పెట్టుకోగా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన పలు సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కులు స్థానిక ప్రజా ప్రతినిధులు,టిఆర్ఎస్ పార్టీ శ్రేణులుతో కలసి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ )ఈరోజు బాధితుల ఇంటికి దగ్గర వెళ్లి వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలిచి వారి అభ్యున్నతికి కృషి చేయడమే కాకుండా, గ్రామాల్లో సమస్యల పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని వారు అన్నారు. రాష్ట్ర సీఎం కేసీఆర్ , స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో గ్రామాల్లో ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఎమ్మెల్యే మరియు నా దృష్టికి తీసుకురావాలని చెప్పిరు. అనంతరం గ్రామాల్లో ఉన్న టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున గ్రామాల్లో స్వాగతం పలికారు.. పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ,బీజేపీ పార్టీ కీ చెందిన పలువురు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ )వారి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీవీ వి కృపేష్,ఇబ్రహీంపట్నం మార్కెట్ మాజీ చేర్మెన్ సత్తు వెంకట రమణ రెడ్డి,అదిబట్ల వైస్ చైర్మన్ కళ్ళమా జంగయ్య, మండల మున్సిపాలిటీ అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు చిలకల బుగ్గ రాములు,కొప్పు జంగయ్య,పొట్టి శ్రీకాంత్, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సర్పంచ్ల ఫోరం బూడిద రామ్ రెడ్డి,వైస్ ఎంపీవీ మంచిరెడ్డి ప్రతావ్ రెడ్డి,ఎంపీటీసీఫోరమ్ ఏనుగు భారత్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్,పాశం రవీందర్ గౌడ్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన విభాగం,టిఆర్ఎస్వి అధ్యక్షులు జెర్కొని రాజు,నిట్టు జగదీశ్వర్,సర్పంచులు చిలకల యాదగిరి, అశోక్ వర్ధన్ రెడ్డి, ఓరుగంటి అరుణగౌడ్,రవీందర్ రెడ్డి గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి,ఎంపీటీసీ ల ం మంగరవీందర్,నాగమణి,జ్యోతి, మాదవి,తెరాస సీనియర్ నాయకులు కే భారత్ కుమార్, మంకాల దాస్,పి కృష్ణ,కొంగర బీరప్ప,చీమల జగన్నాథం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ర వేంష్ , న ర సి ం వా , యాదగిరి,ఐలయ్య,డొంకని బాలు గౌడ్,మండల్, మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు పైల తిరుమల్ రెడ్డి,నిమ్మల ప్రసాద్ గౌడ్, భగీరథ సాగర్,బద్రీనాథ్ గుప్తా,జానీ పాషా,పాతూరి రాజేష్ గౌడ్,ప్రవీణ్ నాయక్,మనీష్ రెడ్డి, ధ్రువ కుమార్,విక్రమ్,డీ మహేష్ కుమార్,చంటి,బాషా,శరత్, మైనార్టీ నాయకులు రియజ్, షరీఫ్,తెరాస శ్రేణులు,బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ పుట్టినరోజు వేడుకలు..



పాలేరు మార్చ్ 10 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళ చెరువు గ్రామంలో ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటూరి శేఖర్, పుట్టిన రోజు వేడుకలను, తన స్వగ్రామం జీళ్ళ చెరువు గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మలిడి వెంకన్న, ఎస్.కె ఆషిఫ్ ఫాషా, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డు నరేందర్, తదితరులు పాల్గొన్నారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పందు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేదు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## స్కూటీ ని ఢీకొన్న కారు - మహిళకు తీవ్ర గాయాలు



బెల్లంపల్లి మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని కాల్టెక్స్ పై ఓవర్ బ్రిడ్జి మీద గురువారం నాడు జరిగిన కారు ప్రమాదంలో స్కూటీ పై వెళ్తున్న స్థానిక ఇంక్లైన్ బస్తీకి చెందిన రమాదేవి నీ కారు ఢీకొనడంతో తీవ్రగాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించినట్లు స్థానిక ప్రభుత్వ వైద్య అధికారులు తెలిపారు. ఈ సంఘటనపైస్థానిక రెండవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాల నిమిత్తం విద్యార్థుల ఎంపిక

### జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ బ్యూరో 10 మార్చ్ ప్రజా పాలన : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ , రామంతపూర్ లలో ప్రవేశాల నిమిత్తం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆరుగురిని లాటరీ పద్ధతిలో ఎంపిక చేశామని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. ఎంపికైన విద్యార్థులు వర్తియా శ్రీలత, ఇస్లావత్ స్రవంతి, ఆరాధ్య చౌహాన్ ముగ్గురు అమ్మాయిలు కాగా పాఠియా విక్రమ్ , కాట్రావత్ హర్షవర్ధన్ , మర్పల్లి హర్షవర్ధన్ ముగ్గురు అబ్బాయిలను లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఈ లాటరీ విధానం జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ , జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కోటాజి ఆధ్వర్యంలో జరిగింది . ఎంపిక అయిన విద్యార్థులు కులము , ఆధార్ , జన్మదిన, ఆదాయ ధ్రువపత్రాలతో పాటు మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని ఈ నెల 15 న గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో హాజరుకావాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నాగరాణికి ఘనంగా వీడ్కోలు



మధిరమార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో బంజారా కాలనీలో పాఠశాల యందు బుధవారం నాడుఇటీవల జరిగిన 317 జీవో బదిలీలలో భాగంగా బంజారా కాలనీ పాఠశాల నుండి ములుగు జిల్లాకి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు నాగమణి కి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగరాణి ఎక్కడవిద్యార్థులతో మంచి పేరు తెచ్చుకొని ఇక్కడినుంచి వేరే జిల్లాకు బదిలీ సందర్భంగా అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఎక్కడున్నా నిండు నూరేళ్ళు ఉండాలని అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ ,టి వి యమ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ ,సెక్రటరీ కోటారెడ్డి ,వార్డు కౌన్సిలర్లు అప్పారావు ,మాధవి ,%జావీజ% ఛైర్మన్ కొండలరావు ,అంగన్వాడీ టీచర్లు విజయ,నిర్మల పాఠశాల సిబ్బంది లక్ష్మీ రాజ్యం, రాజు,%వీ=జ% సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆదర్శమూర్తి కీ-శే.గొర్రెపాటి రాధయ్య సంతాప సభ



మధిర మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు రెడ్డి రామనాథం కల్లూరు మండలం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాదయ్య సంతాప సభకు ముఖ్య అతిధి మాజీ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మరియు పలువురు ప్రముఖులు హాజరయి నివాళులు అర్పించి ఈ సందర్భంగా వ్హారు మాట్లాడుతూ రాధయ్యరి బహుముఖ సేవలు కొనియాడి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలియజేసారు గొర్రెపాటి రాధయ్య ఫిబ్రవరి 22 రోడ్ ఆక్సిడెంట్ దుర్ఘటనలో ఆకస్మికంగా మృతి చెందారు ఈరోజు పెద్ద కర్మ, సంతాప సభ కల్లూరు మండలం వారి స్వగ్రామం రావికంపాడులో చెన్నూరుజరిగినది తెలుగుదేశం పాలనలో సర్పంచ్ గా సొసైటీ ఛైర్మన్ గా కల్లూరు మార్కెట్ ఛైర్మన్ గా పనిచేసి ప్రజల మనిషిగా కీర్తి గడించారు పేదలు ఆయనని దేవుడని స్మరించుకొని జోహార్లు అర్పించారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :పిల్లల్లో నైపుణ్యాన్ని పెంచడానికి సైన్స్ ఫెయిర్ లు దోహదపడుతాయన్నారు ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్.కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రతిభా పాటవాలను వీక్షించవచ్చు అని ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని తెలిపారు.

## ఈజిఎస్ పనులను పరిశీలించిన అధికారులు...



సారంగాపూర్, మార్చి 10 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ ఒడ్డెర కాలనీ గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తి అయిన పనులను అధికారులు పరిశీలించారు. నర్సరీ కంపోస్టు షెడ్ తదితర పనులను పరిశీలించి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లపు వెంకటేష్ ఎంపీడీవో వాసల వెంకటేశ్ టిఏ వినోద్ కుమార్ పంచాయతి రాజ్ ఏఈ భూపతి కార్యదర్శి జల తదితరులు ఉన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి 5 వేల విరాళం...



బీరుపూర్, మర్చి 10 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కేంద్రంలో ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి బీరుపూర్ మండల్ బీజేపీ ఇంఛార్జి మాదన్మోహన్ 5 వేల రూపాయల విరాళాన్ని గౌడ సంగం నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఎనగందుల చంద్రశేఖర్ దుట నరేందర్ బూట్ల మార్కండేయ చిర్నేని భాస్కర్ జంగిలి మల్లేష్ ఎరగదిన చిన్నయ్య బీర్పూర్ గౌడ సంగం అధ్యక్షుడు ఎనగంటి జితేందర్ గౌడ్ అల్లకొండ శ్రీనివాస్ అల్లకొండ సత్తయ్య గంగాధర్ నాయిని గణేష్ గుండ అశోక్ గౌడ్ నాయిని శ్రీనివాస్ పులి మురళి గౌడ్ అల్లకొండ తిరుపతి గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మరణించిన కుటుంబానికి 15 వేల రూపాయలు చైర్మన్ అందజేశారు



ఇబ్రహీంపట్నం మార్చి 10ప్రజాపాలన ప్రతినిధి. ఇబ్రహీంపట్నం మండలం సేరి గుడా గ్రామానికి చెందిన మరణించిన రైతు బోస్ పెల్లి దశరథ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి చేతులమీదుగా 15000రూ. అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం సభ్యులు ఏదుల పాండురంగారెడ్డి, వర్త్య సీతయ్య, బొమ్మకంటి అశోక్, సుబ్బు రి జంగయ్య, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం వితరణ..




తల్లాడ, మార్చి 10న (ప్రజాపాలన న్యూస్): తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పులబాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం లూర్థు మాత ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ సందర్భంగా అల్పాహారం వితరణగా అందించారు. కర్నాటి లక్ష్మారెడ్డి, జవ్వాజి నగేష్ గ,రూ 7 వేల రూపాయలు అల్పాహారం నిమిత్తం వితరణ చేశారు. పిల్లలకి అల్పాహారం ఇచ్చిన లక్ష్మారెడ్డికి నగేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, ట్రెజరర్ దగ్గుల నారాయణరెడ్డి గారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## రైతు బీమా పథకం రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది: వ్యవసాయ విస్తరణ అధికారులు



బోనకల్ ,మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రాయన్నపేట, రావినూతల గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు నాగినేని సాయి, మురికిపూడి తేజ రైతు భీమా పంచనామా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రాయన్నపేట, రావినూతల గ్రామాలలో యంగల ఏసు తండ్రి గోపయ్య, గమిడి జమాల్ తండ్రి పెద్ద కోటయ్య అనే రైతులు ఇటీవల గుండె పోటు తో మరణించడం జరిగింది. సదరు రైతులు, రైతు భీమా కి అర్హులైనందున వారి యొక్క నివాసం వద్ద పంచనామా నిర్వహించడం జరిగింది.రైతు భీమా పథకం, రైతులకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందని,గుంట భూమి ఉన్న భీమా కి అర్హత పొందవచ్చుని, భీమా లో అర్హత పొందిన రైతు ఏ కారణం చేత అయిన మరణిస్తే నామినీకి 5 లక్షలు చెల్లిస్తారు. ఈ పథకానికి 18 నుంచి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు అర్హులని,ఆధార్ కార్డ్ లో ఉన్న వయస్సు ను ప్రాతిపదికగా తీసుకోబడుతుందని,భీమా కి అర్హుడైన రైతు ఏ కారణం చేత అయిన చనిపోతే 10 రోజుల్లో నామినీ బ్యాంక్ ఖాతాలో 5 లక్షలు జమచేయబడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు కిన్నెర వాని,కొమ్మినేని ఉపేందర్, ఉప సర్పంచు బోయినపల్లి కొండలు,గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు షేక్ జానీ, పంచాయతీ కార్యదర్శి ఆకుల రేణుక,అంగన్వాడీ టీచర్లు, రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## దేశభక్తి

తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు 1963లో దేశభక్తికోసం ఆరెస్సెస్ శాఖలో చేరాను. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ కార్యక్రమాలు పరిచయమయ్యాయి. జగిత్యాలలో మా ఇంటిముందు దీని కార్యక్రమాలు సాగుతుండేవి. అప్పుడు కీ.శే. కళ్లెపు విద్యాసాగర్‌జీ ముఖ్యశిక్షక్‌గా, కీ.శే. శ్రీధర్‌జీ ప్రచారక్‌గా ఉండేవారు. విద్యాసాగర్‌జీ ప్రచారక్‌గా మారిన తరువాత గడ్డం సంజీవరావు ముఖ్యశిక్షక్‌గా బాధ్యతలు నిర్వహించారు. తరువాత ఆయన కాలేజి, విద్యార్థి సంఘం నాయకుడిగా, ఆ తరువాత ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తలమునకలయ్యారు. నాయకత్వం వహించి జిల్లాలో, రాష్ట్రంలో కలియ తిరిగారు.

నేను నా 14వ ఏట 1963లో 9వ తరగతి నుండి మా ఇంటి పరిసరాల్లోకి వచ్చిన ఆరెస్సెస్ శాఖకు వెళ్లడంలో ప్రత్యేక ఆకర్షణలు కొన్ని ఉండేవి. ఉదయం వ్యాయామం, సూర్య నమస్కారాలు, లాఠీ తిప్పడం నేర్పేవాళు . దాంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. సాయంత్రం శాఖలో పాటలు, ఆటలు, చర్చలు కొద్దిపాటి వ్యాయామం, ప్రార్థన సాగేవి. ఇలా భిన్నమైన వ్యక్తులు కలిసే వాళ్లు. స్నేహాలు పెరిగాయి. పరస్పరం ఆదరణ పెరిగింది. దాంతో శాఖకు వెళ్లాలనే ఆసక్తి పెరుగుతూ వచ్చింది. దేశభక్తికి హిందుత్వ భావానికి మధ్య అభేదం చూపేవారు. హిందుత్వమే దేశభక్తి అన్నట్టుగా దేశభక్తిని, హిందూభావజాలాన్ని కలగలిపి చెప్తుండేవారు.

స్వచ్ఛందంగా ఇతరుల కోసం పనిచేసే వాళ్లు ఆరెస్సెస్‌లో ముఖ్యశిక్షక్‌లుగా, ప్రచారక్‌లుగా వచ్చేవారు. ఒక స్వచ్ఛంద సంస్థ మనుషులను పట్టించుకొని వ్యక్తిత్వాలను మలచాలనుకోవడం అప్పటికి ఒక నూతన విషయం. దాని ప్రాధాన్యత, గాఢత తొలుత అర్థం కాలేదు. అయితే అది వారిపట్ల అభిమానం వ్యక్తమవుతూనే వచ్చింది.

ఆ క్రమంలో నాలుగేళ్ళకు 1967 మార్చిలో 12వ తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. అప్పటి నుండి ఆరెస్సెస్ ముఖ్యశిక్షక్‌గా పనిచేయడం ప్రారంభించాను. నేను స్నేహితులందరినీ అందులోకి కూడగట్టాను. తొలుత నన్ను చూసి సందుగొందుల వెంట పారిపోయిన మిత్రులు క్రమంగా శాఖలో చేరి నేటికీ కొనసాగుతున్నారు. అలా 1967 నుండి 1972 దాకా జగిత్యాలలో, ధర్మపురిలో ఆరెస్సెస్ ముఖ్యశిక్షక్‌గా పనిచేశాను. తురగా రాజిరెడ్డి, సామిరెడ్డి, ఉప్పులంచ శంకర్, భీమనాతి ప్రభాకర్, కప్పల దామోదర్, ఆర్.గంగాధర్, లింగంపేట లక్ష్మారెడ్డి, ఖాదీబండార్ రమేష్, ఆర్.గంగాధర్, మ్యానపురి రాజనర్సయ్య, గుర్రం నరహరి, సురేందర్, తదితర మిత్రులను ఆరెస్సెస్ శాఖలోకి రెగ్యులర్‌గా వచ్చే కృషి చేశాను. దాంతో కొందరు నేను వాళ్లింటికి రావడం చూసి తప్పించుకునే వాళ్లు. స్థానిక వ్యాపార ప్రముఖులైన కొత్త శంకరయ్య, దారం పురుషోత్తం, జిడిగె కిషన్, రాయంచ ప్రభాకర్, తదితరులను కలుస్తుండేవాడిని. జాగృతి వారపత్రికను, ఆర్గనైజర్ ఇంగ్లీష్ వారపత్రికను, అటల్ బిహారీ వాజ్‌పేయి సంపాదకత్వంలో లక్నో నుండి వెలువడే పాంచజన్యం వారపత్రికను తెప్పించి అందరితో చందాలు కట్టించి చదివించే వాడిని.

ఆరెస్సెస్ కార్యక్రమాలను కళ్లెపు విద్యాసాగర్‌జీ, శ్రీధర్‌జీలతో పాటు నాలుగు జిల్లాల ఇన్‌ఛార్జి అల్దెకర్‌జీ, ప్రాంతీయ విభాగ ఇన్‌ఛార్జి సోంపల్లి సోమయ్య తదితరులు పర్యవేక్షిస్తుండే వారు, సూచిస్తుండే వారు. లంగర్ బీడీని తయారు చేసే ఠాకూర్ బీడీ కంపెనీ మేనేజర్ ఆడెపు గంగారాం, ఖాదీ బండార్ మేనేజర్‌గా పనిచేసే మా పెదనాన్న కొడుకు మిట్టపెల్లి లింబగిరి, మొదలైన వాళ్లుకూడా శాఖకు వస్తుండే వారు. పెద్ద వాళ్లు ఉదయం శాఖకు వచ్చే వాళ్లు. ఉదయం శాఖలో కర్ర సాము నేర్చుకునే వాళ్లు. సాయంత్రం గంటసేపు జరిగే శాఖ కార్యక్రమాలు నాలుగు విభాగాలుగా ఉండేవి. ఒకటి ప్రార్థన, భారతమాత స్తుతి, రెండు ఆటపాటలు, మూడు చర్చా గోష్ఠి, ప్రపంచ విషయాలు, నాలుగు. కాస్త ఎన్.సి.సి. వలె కదంతాల్, ఎక్సర్‌సైజ్, ప్రార్థన వుండేవి. ఒక పాటను కొద్ది రోజుల పాటు వరుసగా అందరూ నేర్చుకునే విధంగా సామూహికంగా అభ్యాసం జరిగేది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## పలకరింపు తో బెదిరింపులు - అధికారులతో సంప్రదింపులు



కూకట్ పల్లి :(ప్రజాపాలన) హైదర్ నగర్ డివిజన్ కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతూనే ఉంది ఇప్పటికే అధికారులకు కొన్ని నిర్మాణాలు సవాల్ గా మారాయి . అంతర్లీనంగా ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఉన్నారు . సమతా నగర్ కాలనీ లో , పార్క్ సమీపంలో కడుతున్న ఈ కట్టడం కేవలం పర్మిషన్ స్టిల్ట్ ప్లస్ టూ కి తీసుకుని నాలుగు అంతస్తులు పైగా కట్టుకుంటూ పోతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు .నిత్య అక్రమ నిర్మాణాలతో కొనసాగుతున్న నోడల్ అధికారి వస్తారు , ఎదో చేస్తారు అని చెప్పడం పరిపాటిగా మార్చుకున్న అధికారులు తీరు స్థానిక ప్రజలకు అర్థం కావడం లేదు. పిర్యాదులు పై స్పందించరు, సమాచార హక్కు చట్టం అంటే విలువలేదు ఇలా నిత్యం ఎదో ఒక సాకులు చెప్పుతూ అక్రమ నిర్మాణ దారులకు కొంగు కాస్తున్నారు. ఎయిడ్స్ రాకుండా ఉండాలంటే కండోమ్ వాడాలి అని చెప్తారు కానీ చాలా మంది ఆ రెండు నిముషాల సుఖం కోసం కక్కుర్తిపడి జీవితాలు నాశనం చేసుకుంటారు . అలాగే అధికారులు కూడా అవినీతికి ఆశపడి ఉద్యోగాలు చేస్తున్నారు భవిష్యత్తు సమస్యలు గుర్తించక పోవడం ఆ సామెత లాగా అవుతుంది అంటున్నారు. ఎన్ని పిర్యాదులు అందినా ఒక్క చర్యకూడా తీసుకోక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అందరికి ఆర్థమవుతుంది. సదరు నిర్మాణ దారుడి చెంశా ఒకడు కరీమ్..నగర్ నుండి ఒత్తాసు పలుకుతూ ఒక అధికారిక పత్రికలో ఉన్నానని ఆ భవనం వద్దకు వెళ్లిన వారికీ ఫోన్ చేసి పలకరింపు తో బెదిరింపులకు పాలపడుతున్నట్లు సమాచారం. ఆ తదుపరి అధికారులకు సంప్రదింపులు జరిపి ఎటువంటి పిర్యాదులు వచ్చినా మాకు చెప్పండి అని ఒప్పందం కుదుర్చుకుని వెళ్లినట్లు సమాచారం. పత్రికల్లో రాస్తూ ఉంటారు .. పిర్యాదులు వస్తే చూస్తూ వుంటారు .. అధికారులు మారుతూ ఉంటారు .. డెప్యూటీ కమిషనర్ ..ఎక్కడ?? అసలు నోడల్ వ్యవస్థ ఉందా..!! లేదా..!! అన్నట్లు ఉంది. మరి జోనల్ కమిషనర్..!! జోక్యం చేసుకునే దాకా ఇంతేనా ...!! అన్నట్లు ఉంది. ఇప్పటికైనా స్పందిస్తారా లేక వదిలేస్తారా వేచి చూడాలి.

## మాదాపూర్ డివిజన్ అభివృదే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతాం: వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి- ప్రజా పాలన/ న్యూస్. :మాదాపూర్ డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని,ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజత్ నగర్ నందు పర్యటించి నూతనంగా చేపట్టినా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్ లైన్ మరియు స్థానికంగా నెలకొన్న మంజీర నీటి సమస్యను హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి మేనేజర్ ఇల్వర్తి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు రామచందర్ నాయకులు హుస్సేన్,ప్రసాద్,నాగులు,జనార్దన్,దశరథ్,చందు,హనుమంతు నాయక్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.....

## రోడ్డు వెడల్పులో భాగంగా ఇల్లు కోల్పోతున్న బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉప అధ్యక్షుడు కోదండ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి10 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మున్సిపాలిటీలో నాగన్ పల్లి వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డు వెడల్పు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం అధికారులు. నిరుపేద ప్రజల ఇళ్లను ఎలాంటి నష్ట పరిహారం చెల్లించకుండా, నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం జరిగింది, ఈ విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి గురువారం రోజు జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్, శేఖర్ గౌడ్, కొత్త కుర్మ శివ కుమార్, దండే రామ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శంకర్ గౌడ్, కౌన్సిలర్ మోహన్ నాయక్, తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిలర్ అనురాధ దర్శన్,ఎంపీటీసీ జయ నందం, నాయకులు కృష్ణ,మాజీ సర్పంచులు బుపతి గళ్ళ రాజు ఎంపిటిసిలు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉదెయ్ పాల్ రెడ్డి, మరియు ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి,శ్రీహరి, ఎమ్మెన్నార్ టీం సభ్యులు, ఇల్లు కోల్పోయిన బాధితుల కుటుంబ సభ్యులు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని నింపి, ఇంటి స్థలం, నష్టపరిహారం మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేంతవరకు ప్రభుత్వంపై పోరాటం చేసి మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మహేష్, రవి కిరణ్, పాల్గొన్నారు, అనంతరం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు చేపట్టాలని తెలిపారు సానుకూలంగా స్పందించిన కమిషనర్ హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు, ఆపదలో ఇల్లు కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న నత్తి రాములమ్మను మీకు మేము అండగా ఉంటామని ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి నష్ట పరిహారం అందించే అంతవరకు మేము కృషి చేస్తామని ఆమెకు మనోధైర్యాన్ని అందించారు మాకు మద్దతుగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, అనంతరం వినోబా నగర్ లోని జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఆశ్రమంలో నేలమట్టమైన ఆశ్రమాన్ని చూసి అనంతరం అధికారులతో మాట్లాడి పునర్ నిర్మించడానికి మా శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.

## హైదర్ నగర్ మెయిన్ రోడ్డు వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు సిపిఎం ప్రజాసంఘాల విజయం




హైదరాబాద్: హైదర్ నగర్ మెయిన్ రోడ్డు వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడాన్ని సిపిఎం పార్టీ మరియు తెలంగాణ గిరిజన సంఘం ఎన్ పి ఆర్ డి సి ఐ టి యు కెవిపిఎస్ పట్నం తదితర ప్రజా సంఘాల హర్షం వ్యక్తం చేశారు ఈ సంఘాల ఆధ్వర్యంలో గతంలో ఎన్నోసార్లు నిరాహార దీక్షలు ధర్నాలు మేయర్ నుండి కమిషనర్ మండల్ ఆఫీస్ లో ట్రాఫిక్ పోలీస్ అధికారులకు వర కు వినతి పత్రాలు ఇవ్వడం ద్వారా స్పందించిన ప్రభుత్వ అధికారులు హైదర్ నగర్ బస్తి మెయిన్ రోడ్డు వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం జరిగింది కానీ అక్కడ రోడ్డు దాటడానికి కేటాయించిన టైం ఇరవై సెకండ్లు మాత్రమే ఉన్నది పెద్ద రోడ్డు హైవే రోడ్డు కావడం మూలాన ప్రజలు రోడ్డు దాటడానికి 30 సెకండ్లు పడుతుంది కావున 30 సెకన్లకు పెంచాలని డిమాండ్ చేశారు అదే కాదు డివైడర్ వద్ద దారి ఇరుకుగా ఉండటం వల్ల కూడా ప్రజలకు అసౌకర్యంగా ఉంది దీన్ని 15 ఫీట్ల కు పెంచాలని డిమాండ్ చేశారు కొన్ని రోజులపాటు ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ ని ఏర్పాటు చేయాలని అలాగే సి సి కెమెరాలు అమర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం కుకట్పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్ బాలానగర్ మండల కార్యదర్శి రాజశేఖర్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కే కృష్ణ నాయక్ ఎంపీ ఆర్ డి జిల్లా అధ్యక్షులు ఏ రంగారెడ్డి సిపిఎం స్థానిక నాయకులు బి శ్రీను మహేష్ బ్రహ్మచారి వెంకటేష్ అశోక్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు ఇట్లు ఎం శంకర్ సిపిఎం కూకట్పల్లి మండల కార్యదర్శి

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము నందు సాయి ప్రసాదం అన్నదానం వితరణ



మధిర మార్చ్ 10 ప్రజా పాలన ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలో గురువారం న్నాడు సాయి సన్నిధిలో గురువారం, పాల్గుణ మాసం, పాడ్యమి శ్రీ దివ్య షిర్డీ సాయిబాబా దేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం దాతలు అబ్బూరి రామకృష్ణ, సంధ్యారాణి,సర్పంచ్ ఆత్కూరు గ్రామంకుమారులు అబ్బూరి పవన్, రామన్ తిరుమల దాసు తిరుపతయ్య నాగమణి కటికల కుమార వర్ధన్ రెడ్డిచే అన్న ప్రసాదం వితరణ చేసినారులిఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గురువారం నాడ్ను సాయి సన్నిధిలో అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయడం వల్ల సాయి కృపక్ను పాత్రులవుతారని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారుఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ ప్రతి గురువారం జరిగే సాయంత్రం సాయి పల్లకి సేవ భజన ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు, అబ్బూరి సంధ్యారాణి, నంబూరి శ్రీహరి నిత్య సేవకులు సత్యవతి, పబ్బతి నాగేశ్వరరావు, మైలవరపు రాము, భక్తులుచే అన్నదాన వితరణ చేసినారు మరియు కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారులి

## హెచ్.పీ గ్యాస్ అధినేత ఆధ్వర్యంలో అన్న వితరణ



మధిర మార్చి 10 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు కీర్తిశేషులు శ్రీ లిదోసపాటి మణికంతలి జ్ఞావకార్థం సందర్భంగా వారి మేనత్త లిహెచ్.పీ గ్యాస్ ప్రొప్రైటర్ శ్రీమతి దోసపాటి కళ్యాణిలి డాక్టర్ వసంతమ్మగారి సేవాసదనము మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులకు మరియు సిబ్బంది అన్న వితరణ చేశారుఈ సందర్భంగా లిశ్రీమతి దోసపాటి కళ్యాణిలి ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల పట్ల సానుభూతి కాదు వారిని సమాజంలో స్వశక్తితో మానసికంగా దృఢ సంకల్పంతో జీవించుటకు ప్రతి ఒక్కరు వారికి సహకరించాలి ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది వాసు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా సేవా సదనము డైరెక్టర్ డాక్టర్ కె షీలారాము మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు అన్న వితరణ చేసిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నిదానపురం సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీపీ కి ఘన సన్మానం



మధిర మార్చి 10 ప్రజా పాలనప్రతినిధి మధిర మండలం నిధానపురం గ్రామపంచాయతీ నందు గురువారం నాడుమహిళ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ మహిళా వార్డు సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, హెల్త్ వర్కర్స్, ఐకేపీ సిబ్బంది ని వారి యొక్క విశిష్ట సేవలకు గాను శ్రీమతి మెండెం లలిత , ఎంపీపీ ఆధ్వర్యంలో శ్రీయుత ఎంపీడీఓ కుడుముల విజయభాస్కర్ రెడ్డి మరియు సర్పంచ్ బాదా కృష్ణారెడ్డి అధ్యక్షతన ఘనంగా సత్కరించుట జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాల్లో . మహిళలు రాజకీయంగా వ్యాపారాలు పారిశ్రామికంగా లో మహిళలు చైతన్యవంతులై రాష్ట్రాల్లో గ్రామపంచాయతీలు మండల పరిషత్తు లో మహిళలు కూడా రాజకీయంగా పెరుగుతూ ప్రజల్లో విశ్వాసంతో కూడిన మహిళలకు మహిళలు అంటే మహిళ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారుకార్యక్రమంలో టీఆరెస్ నాయకులు వెంకన్న , ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి వెంపటి మరియమ్మ , ఉప సర్పంచ్ శ్రీ అమరవాది నర్సిరెడ్డి , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

## నర్సమ్మకు కాంగ్రెస్ నాయకులు సీతారాములు నివాళులు



తల్లాడ, మార్చి 10 (ప్రజాపాలన న్యూస్): ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని బేతిపల్లి గ్రామంలో క్రీ నర్సమ్మకు జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగా సీతా రాములు నివాళులు అర్పించారు. బుధవారం ఆమె దశదిన కార్యక్రమానికి ఆయన హాజరై వారి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు బుక్కా.కృష్ణవేణి, హరిబాబు యాదవ్, నల్లమోతు. సునీల, గంగుల వెంకటేశ్వర్లు, గొల్ల అప్పారావు, ఎర్రగొల్ల.కృష్ణ, రాజులపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూల్ లను తలదన్నేలా సర్కార్ బడులు జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్



జగిత్యాల, మార్చి, 10 ( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తరగతులు ప్రారంభించుటకు జిల్లా పరిషత్ ద్వారా ఆమోదించబడిన అండర్ టేకింగ్ సర్టిఫికెట్స్ సంబంధిత ప్రధానోపాధ్యాయులకు జిల్లా ప్రజా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో జడ్పీ చైర్పర్సన దావ వసంత సురేష్ అందజేసినారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ పేద బిడ్డల బిడ్డలందరికీ కార్పొరేట్ స్థాయిలో విద్య అందించాలని మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రారంభించారని, విద్య వ్యవస్థ పటిష్ఠతకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన కల్పించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుందరవరధారాజన్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# చిరు 154కి కాస్ట్యూమ్ డిజైనర్ ఎవరు?




మెగాస్టార్ చిరంజీవి సైరా నరసింహారెడ్డి తరువాత స్పీడు పెంచేశారు. ఈ మూవీ ఆశించిన ఫలితాన్ని అందించకపోవడంతో వెంటనే మరో చిత్రాన్ని ప్రారంభించిన మెగాస్టార్ ఆ మూవా తరువాత బ్యాలాక్ టు బ్యాక్ వరుసగా నాలుగు చిత్రాలని లైన్ లో పెట్టేశారు. ప్రస్తుంత ఈ చిత్రాలన్నీ చిత్రీకరణ దశలో వున్నాయి. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న ఆచార్య చిత్రీకరణ పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అయిపోయింది. దేశాదాయ భూముల కుంభకోణం నేపథ్యంలో రూపొందిన ఈ మూవీని ఏప్రిల్ 29న విడుదల చేయాలని ఇప్పటికే మేకర్స్ రిలీజ్ డేట్ ని విడుదల చేసిన విషయం తెలిసిందే.కాజల్ అగర్వాల్ హీరోయిన్ నటిస్తున్న ఈ చిత్రంలోని కీలక పాత్రలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సిద్ధాగా రెబల్ లీడర్ గా కనిపించబోతున్నారు. చరణ్ కు జోడీగా బుట్టబొమ్మ పూజా హెగ్డే నటిస్తోంది. భారీ అంచనాలు నెలకొన్న ఈ మూవీ భారీ స్థాయిలో పాన్ ఇండియా వైడ్ గా విడుదల కాబోతోంది. ఈ మూవీ తరువాత మెగాస్టార్ గాడ్ ఫాదర్ వాల్తేరు వీరయ్య భోళా శంకర్ చిత్రాల్లో నటిస్తున్నారు. యంగ్ డైరెక్టర్ వెంకీ కుడుముల చిత్రం త్వరలో సెట్స్ పైకి రానుంది.ఇందిలా వుంటే చిరు 154 మూవీ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అండర్ కవర్ పోలీస్ ఆఫీసర్ గా చిరు నటిస్తున్న ఈ మూవీ వైజాగ్ షిప్ హార్బర్ నేపథ్యంలో అత్యంత భారీ స్థాయిలో తెరపైకి రాబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలోని ఓ కీలక అతిథి పాత్రలో హీరో మాస్ మహారాజా రవితేజ నటించబోతున్నారంటూ వార్తలు వనిపిస్తున్న విషయం తెలిసిందే. శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కాస్ట్యూమ్ డిజైనర్ గా చిరు పెద్ద కుమార్తె సుష్మిత వర్క్ చేస్తోంది.ఇదే విషయాన్ని మేకర్స్ గురువారం ఆమె పుట్టిన రోజు సందర్భంగా వెల్లడించారు. ఓ పోస్టర్ ని విడుదల చేసిన మేకర్స్ ఈ సందర్భంగా సుష్మితకు పుట్టిన రోజు శుభాకాంక్షలు అందజేశారు. జై చిరంజీవి చిత్రం నుంచి సుష్మిత మెగాస్టార్ చిరంజీవి చిత్రాలకు కాస్ట్యూమ్ డిజైనర్ గా వ్యహరిస్తున్నారు. అయితే ఖైదీ నంబర్ 150 సమయంలోనే ఆమె పేరు బయటికి రావడం గమనార్హం.

# సాలిడ్ యాక్షన్ సీక్వెన్స్ లో "సర్కారు వారి పాట".!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశు రామ్ పెట్ల తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ సినిమాపై మహేష్ ఫాన్స్ చాలా ఆసక్తికర అంచనాలు నెలకొల్పుకుని ఎదురు చూస్తున్నారు.మరి ఈ గ్యాప్ లో మేకర్స్ ఓ పక్క అదిరే అప్డేట్స్ తో పాటు కీలక సన్నివేశాలు షూట్ కూడా ప్లాన్ చేశారు. ఇక ఇదిలా ఉండగా ఆల్రెడీ నెక్స్ట్ సాంగ్ గా ఓ మాస్ సాంగ్ ని ప్లాన్ చెయ్యగా ఇపుడు షూటింగ్ కి సంబంధించి అప్డేట్ తెలుస్తుంది. ప్రస్తుతం మేకర్స్ సాలిడ్ యాక్షన్ సీక్వెన్స్ లో బిజీగా ఉన్నారట.హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీ లో తెరకెక్కిస్తున్నారట. ఇది కూడా సినిమాలో మంచి హై వోల్టేజ్ లో ఉంటుందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# బాలీవుడ్ స్టార్స్ ని ఇరిటేట్ చేస్తున్న 'పుష్ప' మేనియా



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన హైఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'పుష్ప ది రైజ్'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కించిన ఈ చిత్రం గత ఏడాది డిసెంబర్ లో విడుదలై పాన్ ఇండియా వైడ్ గా సంచలనాలు సృష్టించింది. రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ బాక్సాఫీన్ దుమ్ముదులిపింది. ఇక్కడో విశేషం ఏంటంటే ఉత్తరాదిలో మేకర్స్ ఈ మూవీ కోసం ఎలాంటి ప్రచారం చేయలేదు. బాంబేలో ప్రత్యేకంగా స్టేచేసి వారం రోజుల పాటు ప్రమోషన్స్ ని హోరెత్తించలేదు.కామ్ గా హిందీ వెర్షన్ రిలీజ్ చేసి సైలెంట్ అయిపోయారు. అయినా సరే అక్కడ మౌత్ టాక్ తో ఈ మూవీ రూ. 100 కోట్ల మార్కుని దాటి భారీ వసూళ్లని రాబట్టింది. దీంతో బాలీవుడ్ వర్గాలతో పాటు ట్రేడ్ వర్గాలు షాక్ లోకి వెళ్లిపోయారు. నో పబ్లిసిటీ.. స్టార్స్ రాలేదు. ప్రచారం చేయలేదు. అయినా ఏంటీ క్రేజ్ అని అవాక్కయ్యారు. ఈ మూవీ నార్త్ లో సాధించిన వసూళు ఇప్పుడు బాలీవుడ్ బిగ్గీస్ ని ప్రశ్నార్థకంలో పడేశాయి. ఏంటీ 'పుష్ప' మేనియా..? ఏది వర్కువుట్ అయింది? .. అంటూ బాలీవుడ్ లో ఓరుగా చర్చ జరుగుతూనే వుంది.పుండు పై కారం చల్లిన చందంగా బాలీవుడ్ మీడియా ప్రతీ హిందీ సినిమా ప్రెస్ మీట్ లో 'పుష్ప' వసూళ్లని నార్త్ లో దాని మేనియాని ప్రశంసిస్తూ బాలీవుడ్ హీరోలపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ వారిని ఇరిటేట్ చేస్తూనే వున్నారు. అల్లు అర్జున్ ని పాన్ ఇండియా స్టార్ గా నిలిబెట్టిన 'పుష్ప' ఫీవర్ ఇప్పుడు బాలీవుడ్ వర్గాలని గట్టిగా తాకుతూ వారి సహనాన్ని పరీక్షిస్తోంది.'బాహుబలి' తరువాత సౌత్ నుంచి భారీ క్రేజ్ ని సొంతం చేసుకున్న ఫస్ట్ పాన్ ఇండియా మూవీగా రికార్డులు సృష్టించిన 'పుష్ప' పై ఇటీవల 'బచ్చన్ పాండే' ప్రెస్ మీట్ లో అక్షయ్ కుమార్ అన్న మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి.బాలీవుడ్ ఖిలాడీ నటించిన తాజా చిత్రం 'బచ్చన్ పాండే'. తమిళ హిట్ చిత్రం 'జిగర్తాండ' ఆధారంగా ఈ చిత్రాన్ని రీమేక్ చేశారు. ఫర్హాద్ సమ్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కృతిసనన్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హర్షద్ వార్సీ కీలక పాత్రల్లో నటించారు. సాజిద్ నదియా వాలా నిర్మించిన ఈ చిత్రం మార్చి 18న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రమోషన్స్ ని ప్రారంభించారు. ఇటీవల ముంబైలో జరిగిన ప్రమోషనల్ ప్రెస్ మీట్ లో అక్షయ్ కుమార్ కృతిసనన్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హర్షద్ వార్సీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓ లేడీ రిపోర్టర్ ఆసక్తికరమైన ప్రశ్న వేసింది. టాలీవుడ్ నుంచి వచ్చిన 'పుష్ప' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. దాని ధాటికి తట్టుకోలేక బాలీవుడ్ చిత్రాలు వెనకబడిపోయాయి. మాసీవ్ కమర్షియల్ మూవీగా రూపొందిన ఈ మూవీ రిజల్ట్ ని మీరు ఎలా చూస్తారు? అని అక్షయ్ కుమార్ ని ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు అక్షయ్ కొంత ఇరిటేట్ కావడం గమనార్హం. ముందు మీ మాటలతో ఏకీభవిస్తున్నానని మాత్రమే సమాధానం చెప్పడంతో అంతేనా? ఇంకా చెప్పండి? అంటూ పొడిగించింది.. దీంతో 'గంగూబాయి' ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని సాధించింది అని చెప్పుకొచ్చాడు. అది వేరే జానర్ ఫిల్మ్ అని దానికి 'పుష్ప'కు సంబంధం లేదని మరో సారి ప్రశ్నించింది. అంతే కాకుండా టాలీవుడ్ డైరెక్టర్స్ కంటెంట్ తో పాటు కమర్షియల్ మాస్ ఎంటర్ టైనర్ లని అందిస్తున్నారని కానీ బాలీవుడ్ లో మాత్రం కంటెంట్ ఓరియెంటెడ్ ఫిల్మ్స్ మాత్రమే చేస్తున్నారని అక్షయ్ కుమార్ గాలితీసేసే ప్రయత్నం చేసింది. దీంతో అక్షయ్ కుమార్ కొంత అసహనానికి గురయ్యారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట సందడి చేస్తోంది.

# రాధే శ్యామ్ యూఎస్ ప్రీ సేల్స్ గట్టిగానే!

యంగ్ రెబల్ స్టార్, పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ హీరోగా నటిస్తున్న చిత్రం రాధే శ్యామ్. యూ వీ క్రియేషన్స్ పతాకంపై భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రం కి రాధా కృష్ణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం మార్చ్ 11 వ తేదీన భారీగా విడుదల కానుంది. బుకింగ్స్ మొదలైన అన్ని చోట్ల ఎక్స్ లెంట్ రెస్పాన్స్ వస్తోంది. అన్ని చోట్ల కూడా బుకింగ్స్ గట్టిగానే అవుతున్నాయి. యూ ఎస్ లో ఇప్పటి వరకు 600కే డాలర్ల కి పైగా ప్రీ సేల్స్ ద్వారా బుక్ అయినట్లు తెలుస్తోంది.పలు చోట్ల ఇంకా థియేటర్స్ కౌంట్ పెరుగుతూ ఉండటం తో ఇంకా పూర్తి డీటైల్స్ రావాల్సి ఉంది. పూజా హెగ్డే హీరోయిన్ గా నటించిన ఈ చిత్రానికి సంగీతం జస్టిన్ ప్రభాకరన్ అందించగా, మ్యూజికల్ సెన్సేషన్ థమన్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అందించారు.




# ఏపీలో 'రాధేశ్యామ్' కు కొత్త టెన్షన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన భారీ చిత్రం 'రాధేశ్యామ్' ఈ శుక్రవారం వరల్డ్ వైడ్ గా భారీ స్థాయిలో విడుదలవుతోంది. దాదాపు మూడున్నరేళ్ల విరామం తరువాత ప్రభాస్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టే సినిమా వుంటుందనే సంకేతాల్ని తాజాగా విడుదల చేసిన రిలీజ్ ట్రైలర్ కలిగించింది. దీంతో వరల్డ్ వైడ్ గా ఈ మూవీ కి అడ్వాన్స్ బుకింగ్స్ రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి. మరి కొన్ని గంటల్లో సినిమా రిలీజ్ అవుతుండగా మరి కొన్ని గంటల్లో ప్రీమియర్స్ ప్రారంభం కాబోతున్నాయి.ఈ నేపథ్యంలో ఏపీ లో 'రాధేశ్యామ్'కు బిగ్ షాక్ తగినట్టుగా తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. గత కొంత కాలంగా టాలీవుడ్ చిత్రాలకు టికెట్ రేట్లని పెంచుకునే వీలు లేకుండా ఏపీ ప్రభుత్వం జీవో నం.35 పేరుతో కొత్త జీవోని తీసుకొచ్చింది. అప్పటి నుంచి భారీ చిత్రాలు టికెట్ రేట్ల విషయంలో తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నాయి.కొన్ని చిత్రాలు బడ్జెట్ ని బట్టి సేఫ్ గా బయటపడితే మరి కొన్ని చిత్రాలు బయ్యర్లకు నష్టాలని మిగిల్చాయి. అయితే ఈ పద్దతిలో మార్పుని కోరుతో ఇండస్ట్రీ నుంచి మెగాస్టార్ చిరంజీవి మహేష్ బాబు ప్రభాస్ రాజమౌళి కొరటాల శివ ఆర్ . నారాయణ మూర్తి ప్రత్యేకంగా ఏపీ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు.ఇది జరిగిన కొన్ని రోజులకు అంటే తాజాగా ఏపీ ప్రభుత్వం జీవో 35ని సవరిస్తూ భారీ చిత్రాలు వంద కోట్ల బడ్జెట్ తో నిర్మించిన చిత్రాలు ఏపీలో 20 శాతం చిత్రీకరణ జరుపుకున్న చిత్రాలకు టికెట్ రేట్లని పెంచుకోవచ్చని ఐదవ షోని ప్రదర్శించకోవచ్చని కొత్త జీవోని విడుదల చేసింది. దీంతో ఇండస్ట్రీ అంతా సంబరాలు చేసుకున్నారు. ఇక పై విడుదలయ్యే పెద్దచిత్రాలకు ఈ జీవో ఉపయోగపడుతుందని అంతా భావించారు.జీవో విడుదలైన తరువాత 'రాధేశ్యామ్' థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ నేపథ్యంలో ఈ మూవీకి భారీ స్థాయిలో ఓపెనింగ్స్ లభించే అవకాశం వుందని తాజా జీవో ఈ చిత్రానికి మరింత సపోర్ట్ గా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాలు 'రాధేశ్యామ్' మేకర్స్ భావించారు. కానీ ఈ మూవీ మరి కొన్ని గంటల్లో రిలీజ్ కానున్న నేపథ్యంలో ఏపీకి చెందిన థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కాకపోవడం పలువురిని షాక్ కు గురిచేస్తోంది. రిలీజ్ వేళ బుక్ మై షో సైట్ తో టికెట్ బుక్ చేసుకోవాలని ప్రయత్నిస్తున్న వారికి సైట్ లో 'రాధేశ్యామ్' కనిపించకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఏపీ ప్రభుత్వం టికెట్ హైక్ కి సంబంధించిన జీవోని విడుదల చేసిన తరువాత కూడా ఏపీ లో ఓ భారీ చిత్రానికి ఇలాంటి పరిస్థితి ఏంటని ఇది బుక్ మై షో సైట్ లో జరిగిన టెక్నికల్ లోపమా లేక ఏపీ ప్రభుత్వం ఆన్ లైన్ టికెటింగ్ విధానాన్ని తామే ప్రారంభిస్తామని చెప్పడం వల్లే 'రాధేశ్యామ్' టికెట్స్ ఇంకా ఏపీలో బుక్ కావడం లేదా? అన్నది ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## ఇంకా మంచి హోల్డ్ లోనే "భీమ్లా నాయక్" వసూళ్లు.!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు రానా దగ్గుబాటిలు నటించిన లేటెస్ట్ సాలిడ్ మాస్ ఎంటర్టైనర్ చిత్రం "భీమ్లా నాయక్". దర్శకుడు సాగర్ కే చంద్ర తెరకెక్కించిన ఈ చిత్రం గత ఫిబ్రవరి 25న రిలీజ్ అయ్యి పవన్ మరియు రానా ల కెరీర్ లో భారీ హిట్ గా నిలిచింది. మొదటి రోజే సాలిడ్ సాలిడ్ ఓపెనింగ్స్ అందుకొని తర్వాత రెండు వీకెండ్స్ లో కూడా మంచి వసూళ్లను భీమ్లా నాయక్ అందుకుంది.అయితే ఇప్పుడు వీక్ డేస్ లో కూడా భీమ్లా నాయక్ మంచి వసూళ్లనే రాబట్టినట్టుగా తెలుస్తుంది. లేటెస్ట్ గా అయితే ఈ సినిమా 13వ రోజు కూడా కోటి రూపాయలకు పైగా షేర్ ని ఓవరాల్ గా అందుకున్నట్టు తెలుస్తుంది. దీనితో బాక్సాఫీస్ దగ్గర భీమ్లా నాయక్ మంచి హోల్డ్ నే కనబరిచింది అని ట్రేడ్ వర్గాల వారు అంటున్నారు. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందివ్వగా త్రివిక్రం మాటలు, స్క్రీన్ ప్లే అందించారు. అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989